తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
శనివారం 04 జనవరి 2025
పేజీలు-18

## మహిళలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

**నాగర్ కర్నూల్ జనవరి 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

సమాజంలో నేటి మహిళలు సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాలని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి -

మిగతా2లో



## పంచాయతీతో పాటే
# మున్సిపల్



- ఈ నెల 26న ముగియనున్న మున్సిపాలిటీల టర్మ్
- కొత్తగా 12 మున్సిపాలిటీలు 2 కార్పొరేషన్ల ఏర్పాటు
- డివిజన్లు ఓటర్ల లిస్టుపై అధికారుల కసరత్తు

**హైదరాబాద్**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలతో పాటు. లేదంటే కొద్ది రోజుల గ్యాప్తో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపి స్తున్నాయి. ఈ నెల 26తో మున్సిపాలిటీల టర్మ్ ముగియ నుంది. సంక్రాంతి పండుగ తర్వాత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసి ఈ నెల చివరివారం నుంచి ఫిబ్రవరి మొదటి వారంలోగా మూడుదశల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. దాని ప్రకారం బీసీ రిజర్వేషన్ల పై సర్కారు ప్రకటన చేయగానే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలు కానుంది. పంచాయతీల పదవీకాలం గతేడాది ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై - మిగతా3లో



## మన వల్ల పదవులకు
# వన్నె రావాలి

### రాష్ట్ర అభ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి**

పదవుల వల్ల మనకు వన్నె రావడం కాదని, మన వల్ల పదవులకు వన్నె రావాలని రాష్ట్ర అభ్కారీ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.నారాయణపేట జిల్లా మక్తల్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మక్తల్ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శు భాకాంక్షలు,అభినందనలు తెలిపారు.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని,మక్తల్ మార్కెట్ కమిటీకి అవసరమైనవన్నీ సమకూరుతాయని తెలిపారు. కొత్తగా నియమించబడిన పాలకవర్గం కరీంనగర్ జిల్లాలోని ముల్కనూర్ మార్కెట్ కమిటీ ని సందర్శించాలని - మిగతా2లో

## ఘనంగాచదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి

గద్వాల,(ప్రజా జ్యోతి) జనవరి 03: గద్వాల జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆఫీసులో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి బహుజనసేన జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సామాజిక విప్లవకారిణి మనదేశపు తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహోన్నత మహిళ రచయితసావిత్రిబాయిపూలే,మహాత్మజ్యోతిరావు పూలే భార్యగానే అందరికీ తెలుసు.కాని ఆమె మహిళా ఉద్యమ గొంతుక చైతన్య పతాక అన్న సంగతి కొందరికే తెలుసు.మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న రైతుదంపతులైన ఖండోజి నవ్సే పాటిల్, లక్ష్మీబాయి దంపతులకు సావిత్రిబాయి పూలే జన్మించారు.ఈ మహిళ గురజాడచెప్పినట్లుచరిత్రనే తిరగరాసింది.బ్రాహ్మణ ఆధిపత్యం కొనసాగుతున్న ఆ కాలంలో సంఘసంస్కరణకు బాటలు వేసింది. తొమ్మిదేళ్ల వయస్సులోనే పన్నెండేళ్ల మహాత్మ జ్యోతిరావును వివాహమాడారు భర్త సహకారంతో చదువుకుని 1848 మే 12న బహుజనుల కోసం పూనేలోనిబుధవార్‌పేట్‌లో మొదట పాఠశాలను ప్రారంభించారు.దేశంలోనే మొదటిఉపాధ్యాయురాలు అయ్యారు. ఛాందసవాదులు ఆమెపై దాడులు చేసినా భయపడలేదు.నాలుగేళ్లలో 20 పాఠశాలలు - మిగతా2లో



# మహిళలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

-మొదటిపేజీ తరువాయి

మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అధికారికంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ మహానీయురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,. ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 194వ జయంతి సంధర్భంగా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆమెకిచ్చిన ఘనమైన నివాళి అని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయమని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందకుండా చేసిన కట్టుబాట్లను చేధిస్తూ 1848 లో దేశంలోనే మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, తదానంతరం 52 పాఠశాలలకు విస్తరింపజేసిన ఘనత ఆమెదేనన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సమష్టిగా పోరాటం చేసినట్లు, వితంతువులకు శిరోముండనం చేయడాన్ని వ్యతిరేకించి, ఉద్యమం నడిపి విజయం సాంధించిన ధీరవనిత అని కలెక్టర్ తెలిపారు. భర్త జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రీబాయి దేశంలో మహిళా విద్యకు మూలం అయిందని ఆనాడు ఆమె చేసిన ధైర్య సాహసానికి నేడు ఎంతో మంది మహిళలు ఉన్నత రంగాలల్లో రాణించి ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్క మహిళా ఆమె ఆశయాలకు అనుగుణంగా రాణించాలని కలెక్టర్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సూచించారు. సావిత్రిబాయి ఆశయాల సాధనకు సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.



సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని ఆర్పించారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికిస్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రీబాయి ఆశయాల సాధనకు మహిళా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని,ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా

నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ.... స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈరోజు కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించి పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానం చేసుకోవడం ఆమెకి ఇచ్చే నిజమైన గౌరవంగా భావించి భావితరాల బాలికల భవిష్యత్తుకు మహిళా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ఈ సందర్భంగా కోరారు.



అనంతరం పలువురు మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈవో శాలువాతో సత్కరించారు. పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని కీర్తన సావిత్రిబాయి పూలే వేషధారణతో ఆకట్టు కోగా విద్యార్థిని కీర్తనను కలెక్టర్, ఎమ్మెల్యే, అభినందించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, వెంకటయ్య, శోభారాణి, వెంకటేశ్వర్లు, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, ప్రధానోపాధ్యాయురాలు లత మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఉంటేనే సమాజంలో వెలుగులు.. విద్య అన్నిటికి మూలం

**హుస్నాబాద్, జనవరి 03 (ప్రజా జ్యోతి):**



చదువు ఉంటేనే సమాజంలో వెలుగులు.. విద్య అన్నిటికి మూలం అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే 194వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంతో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా బొమ్మగాని రాజ్ కుమార్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ చేశారు. సిఎం కప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. పాఠశాల విద్యార్థి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాన్ని గీసిన బహుమతిని మంత్రికి అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోతారం (ఎస్) పాఠశాలలో సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా రెండు రకాల కార్యక్రమాలు చేసుకున్నాం అన్నారు. సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నాం, మహిళా ఉపాధ్యాయులను సత్కరించుకున్నం అన్నారు. మహిళా సమర్థవంతురాలైతే ఆ కుటుంబం అన్ని విధాలుగా ఎదుగుతుంది అన్నారు. మహిళలు చదువుకోవడం నేరం అనే కాలం నుండి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి చదువుకోవాలి అని విద్యా బోధన అందించడం కోసం సావిత్రి భాయ్ పూలే పోరాడారు అని తెలిపారు. ప్రభుత్వం నుండి ఆ తల్లి పేరు మీద పురస్కారం చేసుకొని మనం సమాజం లోపల నూతన ఒరవడి సృష్టించాం అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మహిళా అధ్యాపక లోకానికి ప్రభుత్వం పక్షాన అభినందనలు తెలిపారు. విద్య బోధన చేసిన సందర్భంలో సావిత్రి భాయ్ పూలే జీవిత చరిత్ర తెలుసుకుంటే విద్యా బోధన మెరుగుపడుతుందని అన్నారు. సావిత్రి భాయ్ పూలే చరిత్ర ఆనాడు నిషేధం నుండి మహిళలు చదువుకోవద్దు అనే కాలం నుండి కష్టపడి చదువుకొని తన హయంలో 52 పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. మేము సగం అనే స్థాయికి ఎదిగేలా చేసిన తల్లి సావిత్రి భాయ్ పూలే అన్నారు.

సావిత్రి భాయ్ పులే జయంతి నీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని తెలంగాణ మహిళా ఉపాధ్యాయులకు ప్రోత్సాహకం లాంటిది అన్నారు. గురుకుల, హాస్టల్, పాఠశాలలు, ఎస్సి, ఎస్టీ బీసీ, మైనారిటీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు సావిత్రి భాయ్ పులేని ఆదర్శంగా తీసుకొని విద్యా బోధన కొనసాగించాలన్నారు. సావిత్రి భాయ్ పులే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మరింత ముందుకి పోవాలన్నారు. పాఠశాల పిల్లలకు సంబంధించి వసతుల కల్పనకు పిల్లల సమస్యలను అధిగమించడానికి మీరంతా ముందుకు రావాలన్నారు. విద్య అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు.



విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించిన బొమ్మగాని రాజ్ కుమార్ కు అభినందనలు తెలిపారు. 250 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ ట్రాక్ అందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాలు, నూతన ఉపాధ్యాయ నియామకాలు, ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీలు, పుస్తకాలు, యూనిఫాం ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తాం అన్నారు. ఇంకా ఎవరైనా బడికిపోని పిల్లలు ఉంటే పాఠశాలలలో చేర్పించాలన్నారు.

అన్ని రకాల శిక్షణ ప్రవేశ పరీక్షలు రాసి ప్రభుత్వ పాఠశాలలో చెప్పుతున్న టీచర్ల శక్తి అమోఘం అన్నారు. పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు పాఠశాలల గదులు ఏర్పాటు చేస్తం, పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచుతాం ప్రైవేట్ పాఠశాల స్కూల్ బస్సు కూడా ఇక్కడికి రాకుండా ఉండేలా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేస్తాం అన్నారు. ఈ

కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో, తాసిల్దార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**చిన్నకోడూర్, జనవరి 3 (ప్రజా జ్యోతి):**

మండల పరిధి మేడిపల్లి గ్రామంలోని జెడ్. పి .హెచ్. ఎస్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందం, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**తొగుట జనవరి 03( ప్రజా జ్యోతి):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపేట లో సావిత్రీబాయి పులే జయంతి సందర్భముగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవము ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పటానికి పూలమాల వేసి ఆమె జీవితం విద్యార్థులకు స్ఫూర్తి అని, విద్య మన జీవితములో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని ఉపాధ్యాయులు తమ ప్రసంగాల ద్వారా వివరించడం జరిగింది. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నయీమ కౌసర్ని ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి శాలువ, పుష్పగుచ్చం తో సన్మానం చేశారు.

## నెంటూర్ గ్రామంలో హరిహర లిఖిత మహాయజ్ఞం

**రాయపోల్ జనవరి 3 ప్రజా జ్యోతి**

హరిహర లిఖిత మహా యజ్ఞం గ్రామ, గ్రామాన నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం నాడు వర్గల్ మండల్ నెంటూర్ గ్రామంలోని హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో జరుగునని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. భక్తులందరు ఈ లిఖిత మహాయజ్ఞంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# మద్యం అమ్మోద్దు..తాగోద్దు తిమ్మాపూర్ గ్రామస్తుల తీర్మానం

**జగదేవపూర్: డిసెంబర్03 (ప్రజాజ్యోతి)**

గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మోద్దని, తాగొద్దని జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామస్తులు శుక్రవారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మడంతో చాలా గొడవలు జరుగుతున్నాయని వివరించారు. అలాగే చాలామంది మద్యానికి బానిసలుగా పచ్చని సంసారంలో చిచ్చులు రేగుతున్నాయని స్పష్టం చేశారు. అందుకు గ్రామస్తులమంతా కలిసి ఒక తాటిపైకి వచ్చి గ్రామంలో మద్యం అమ్మోద్దు తాగొద్దని తీర్మానం చేసినట్లు తెలిపారు. మద్యం అమ్మితే రూ. 5 లక్షల జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. అలాగే ఎవరైనా మద్యం కొనుగోలు చేస్తే పదివేల జరిమాన విధిస్తామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా దొంగ చాటున మద్యం అమ్మితే ఆ సమాచారాన్ని గ్రామస్తుల దృష్టి తీసుకువస్తే వారికి ఐదు వేల రూపాయలు ప్రోత్సహకం అందిస్తామని చెప్పారు. మద్యం లేని మధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని



పేర్కొన్నారు. తీర్మాన పత్రాన్ని జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ కూడా అందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యా విప్లవకారిణి సావిత్రీబాయి పూలే

**- పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య**

**జగదేవపూర్ :డిసెంబర్03 (ప్రజాజ్యోతి)**

అవమానాలను ఎదుర్కొని అక్షరమే ఆయుధంగా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించి దేశంలో విద్యా విధాతగా తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన ఘనత చరిత్ర సావిత్రీబాయి పూలేదని కేబీ పౌండేషన్ చైర్మన్, పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే 1831 లో మహారాష్ట్ర జిల్లాలో జనవరి 3న జన్మించిందని తెలిపారు. భర్త జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడిచి విద్యను నేర్చుకుందని వివరించారు. అనంతరం మహిళలకు విద్యను అందించాలన్న లక్ష్యంతో పాఠశాలలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని మహిళలకు విద్యను అందించారని తెలిపారు. సత్యశోధక్ సంస్థను, మహిళ మండల్ ఏర్పాటు చేసి రెండు వేల మందికి విద్యను అందించారని, అలాగే సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అలాగే సామాజిక అంశాలపై రచనలు, కవితను రాశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు అక్షరమే ఆయుధంగా



విద్యను అభ్యసించాలని కోరారు. నేటి బాలికలు, మహిళలు సావిత్రీబాయి పూలే ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రకటన చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనసూయ, గోపికళ, ఉపాధ్యాయులు సత్తయ్య, మీరాబాయి, భాస్కర్, అనిల్, నాగరాజు, రాజిరెడ్డి, హర్షవర్ధన్, వివిధ పార్టీల నాయకులు దయానంద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్, అశోక్, నవీన్, సత్తయ్య, మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్, జర్నలిస్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీకి బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వండి

**- అధికారంలో ఉన్నప్పుడు అణగదొక్కి నేడు బీసీల జపం చేస్తున్నారు**

**- రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడాల మల్లేశం**

**రాయపోల్/ దౌల్తాబాద్, జనవరి 3 ప్రజా జ్యోతి):**

దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి పదవి బీసీకి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పడాల మల్లేశం సూచించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని మండిప డ్డారు.పదేళ్లలో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు కొత్తగా న్యాయం చేస్తానంటే నమ్మేందుకు బీసీ బిడ్డలు అమాయకులుకాదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా,వారికీ న్యాయంగా అందాల్సిన నిధులను కూడా డైవర్ట్ చేసిందని చెప్పారు.పవర్ పోయిన తర్వాత కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మోసం చేసేందుకు మొసలికన్నీరు కారుస్తోందని విమర్శించారు. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకురావడం విచిత్రంగా ఉన్నద న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన చరిత్ర బీఆర్ఎస్ దని



అన్నారు. ‘బీసీలంతా ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం పెద్ద పీట వేస్తుంటే, బీఆర్ఎస్ కు నచ్చడం లేదని అందుకే ఈ దొంగ దీక్ష పేరిట డ్రామాలు మొదలు పెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# మోడల్ రెవెన్యూ ఆఫీస్ జిల్లాలోనే ఆదర్శం

**- దాతల సహకారంతో మొక్కల కోసం నీటి ట్యాంక్ ఏర్పాట్లు**

జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లాలో ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయం జిల్లాలో ఎక్కడ లేని విధంగా కార్పొరేట్ స్థాయి కార్యాలయంగా రూపు దిద్దుకుంది. గతంలో తహసీల్దార్ కార్యాలయం' నుంచి సబ్ రిజిస్ట్రార్ గా ఏర్పడినప్పుడు ప్రభుత్వం ప్రతి సబ్ రిజిస్టర్ కు కొన్ని నిధులు మంజూరు. చేసి కంప్యూటర్లను, వైరింగ్ తదితర పనులు చేయించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను కార్యాలయానికి వచ్చే ప్రజల ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత తహసీల్దార్ తిరు మలరావు దాతల సహకారంతో మెరుగైన సౌకర్యాలను కల్పించారు. పనుల నిమిత్తం వచ్చే విద్యార్థు లకు, రైతులకు, భూముల క్రయవిక్రయదారు. లకు ఇబ్బందులు తొలగిపోయాయి. పనులు నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పనులు చక చక జరిగిపోతు న్నాయి.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచనల మేరకు ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్త కుండా పనులు సాఫీగా సాగిపోతున్నాయి. దాతల సహకారంతో ఏర్పాట్లు దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో కొత్తగా మూడు కంప్యూటర్లు, 4 కొత్త ప్రింటర్లు, కంప్యూటర్ల టేబుళ్లు, 6వీల్ చైర్స్, 45 ఇంచుల పెద్ద స్క్రీన్ టీవీ, తాగునీటి ఫిల్టర్ వాటర్




ట్యాంక్. కార్యాలయం ముందు నాటిన మొక్కలకోసం డ్రిప్పు ఏర్పాటు చేశారు. నీటి సరఫరా కోసం 2 వేల లీటర్ల ట్యాంక్ ను భవనంపై అమర్చారు. కార్యాలయం లోపల బయట పూర్తిస్థాయి రంగులు వేశారు. అన్ని గదులలో గ్రీన్ పర్చారు. కార్యాలయం ముందు, వెనుక, కొబ్బరి మామిడి మొక్కలను నాటారు. వాటి రక్షణ కోసం కంచె ఉండకుండా కుర్చీలను ఏర్పాటు చేశారు.ప్రజలు ఇబ్బందులు పడొద్దు తహసీల్దార్ తిరుమలరావు, ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయం వచ్చే ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, దాతల సహకారంతో పలు మౌలిక వసతులను కల్పించాం. వసతుల కల్పనకు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**- తల్లి సావిత్రిబాయి పూలేకు జయంతి ఘననివాళి**

జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)

ఝరాసంగం మండల కేంద్రం లోని సావిత్రి బాయి పూలే 194 జయంతి వేడుకలు విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ బి నాగన్న పటేల్ ప్రధానోపాధ్యాయురాలు బి శ్వేత మాట్లాడుతూ దేశంలో స్త్రీల విద్య కోసం పాటుపడిన మహనీయురాలు చదువులతల్లి సావిత్రి బాయ్ పూలే అని కొనియాడారు. సమానత్వము సాధికారత కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావురాలు అని వారన్నారు. సత్యశోధన స్థాపించి సమసమాజ స్థాపన కోసం సమానత్వ కోసం పాటుపడిన తల్లి సావిత్రిబాయి పూలే అని వారు పేర్కొన్నారు. మన దేశంలో నెలకొన్న అసమా నతల కారణంగానే భారతదేశం వెనకబడి పోయిందని గుర్తించిన సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే దంపతులు కుల వ్యవస్థ నిర్మూలన కోసం



జీవితాంతం పాటుపడ్డారు. కొందరు స్వార్థపరుల తప్పుడు ఆలోచనల కారణంగానే ఈ దేశంలో కుల వ్యవస్థ నెల కొందని గుర్తించిన జ్యోతిబా,సావిత్రిబాయి పూలే లు త్యాగనిరతితో కృషి చేసి కులవ్యవస్థ నిర్మూలనకు పాటుపడ్డారు సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తికి వారసులుగా నిలబడదాం వారి ఆశయ సాధన కోసం ముందుకు పోదాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులకు మరియు టీచర్లకు శాలువాలతో సన్మానించి ఘనంగా జరుపుకున్నారు.

# సావిత్రిబాయి పోరాటం.. ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

**- తాళ్ల జనార్ధర్ గౌడ్ ఆధ్వర్యంలో పూలే జయంతి**
**- 194వ జయంతి సందర్భంగా ఘన నివాళులు**
**- రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నర్సింలు**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

లింగ,వివక్ష కుల అసమానతల పై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ నెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నర్సింలు అన్నారు.బహుజన సమాజ్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఎల్లంకి జూనియర్ కళాశాలలో నిర్వహించి ,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత బహుజనలకు ,మహిళలకు అగ్రవర్ణ స్త్రీలకు సైతం విద్యను నిరాకరించిన మనువాదంపై తిరుగుబాటు చేసి దేశంలో మొట్టమొదటిసారి మహిళలకు దళిత బహుజనలకు విద్యను నేర్పిన"దీరవనిత సావిత్రిబాయి పూలే".ఆధునిక తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచిన ఘనత సావిత్రిబాయిదే.భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్య ప్రాధాన్యం కల్పించాలని,



అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు తన జీవితాన్నే అర్పించారని కొనియాడారు.ఆడపిల్లలకు అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పూలే ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలే ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి ప్రతీకగా మహిళ ఉపాధ్యాయులు ప్రతి ఏటా సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మానయ్య, జిల్లా కార్యదర్శి శాంతి కుమార్, నర్సాపూర్ నియోజకవర్గ కార్యదర్శి పవన్ కుమార్,వెల్దుర్తి మండల నాయకులు బిక్షపతి పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు

**- జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్**



జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గ మండలంలోని న్యాల్ కల్ రేజింతల్ సిద్ధి వినాయకుడి 225 వ జయంతి ఉత్సవాలు నాల్గవ రోజు మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని స్వామి వారికి హారతి, అభిషేకం చేసారు. ఆలయకమిటీ సభ్యులు తీర్థప్రసాదా లను అందించి సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు, ఎఎంసి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐన్టియుసి ప్రెసిడెంట్ రాజ్ కుమార్, న్యాల్కల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, ప్రేమ్ రాథోడ్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రప్ప మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 3

మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో శు క్రవారం రోజున సావిత్రిబాయి 194వ జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయుల బృందం నివాళు లర్పించారు ఈ సందర్భంగా హెచ్ డబ్ల్యు ఓ జయరాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి సంఘసంస్కర్త అని సాంఘిక దురాచారాలపై పోరాటం చేసిన వనిత అన్నారు సతీసహగమనం బాల్యవివాహాలు జరగకుండా పోరాటం చేశారని తెలిపారు సావిత్రిబాయి మొట్టమొదటి ఉపాధ్యాయురాలని సావిత్రిబాయి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సి ఆర్ టి ఉపాధ్యాయులు దుర్గయ్య అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ నరేందర్ సత్య గౌడ్ గేమ్సింగ్ రాజేశ్వరి మంజుల పి ఈ టి పానీల్ కుమార్ ఏఎన్ఎం వెన్నెల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి

**- మాతృభూమి అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్యా నాయక్**



**పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి):**

పరిగి నియోజకవర్గంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి ని ఘనంగా నిర్వహించారు. దేశంలో ఉన్న మహిళలకు, బహుజనులకు చదువు లేకుండా చేసిన రోజుల్లో విద్యా తో వెలుగు నింపింది సావిత్రి బాయి పూలే అని మాతృభూమి అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్యా నాయక్ అన్నారు. బడుగుబలహీన వర్గాలకు కులమతాలకు అతీతంగా సమాన విద్య ఉండాలని ఆనాడే విద్యాని అందించిన క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే అని, పూలే దంపతులు మహనీయుల ఆశలయాలను సాధించేవిదంగా యూవత ముందు ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం చాలా సంతోష కరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చేర్క సత్తయ్య, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, జిల్లా జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్, రాజన్న, సాలెటి వెంకట్, శంకర్, రవీందర్ నాయక్, పెద్ది రాజు, ఇలియాస్, బాబ్యానాయక్, రమేష్ ముదిరాజ్, చామంతి బాయి, బాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్ అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన తహాశీల్దార్ వెంకటేష్



**బషీరాబాద్ జనవరి 03 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో అల్లాపూర్ బి ప్రైమరీ స్కూల్ మంతన్ గౌడ్ అంగన్వాడి సెంటర్ శుక్రవారం రోజు తాహాశీల్దార్ వెంకటేష్ సందర్శించ చడం జరిగింది. ఈ సందర్భం లో తహసిల్దార్ మాట్లాడు తూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన బియ్యాన్ని శుభ్రంగా కడిగి వండి పెట్టాలని సూచించారు. అంగ న్వాడి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తదితరులు

## కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తాం

**- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు**

**- టిపిటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**మెదక్ (ప్రజాజ్యోతి )**



కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని, అదిశగా రేవంత్ సర్కార్ ముందుకు సాగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ గత ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని మోసం చేసిందన్నారు. తమ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్యా సంస్థలను నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒకటి స్థాపిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ చార్జీలు పెంచిందన్నారు. మరోవైపు హాస్టల్ విద్యార్థులకు సైతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. పేద విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు టీచర్లు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామిరెడ్డి,జిల్లా నాయకులు సంగయ్య, హిరలాల్, శ్రీనివాస్ రెడ్డీ, ప్రభాకర్, రమేష్, సాయిబాబా, యాదగిరి, రాజయ్య, భాగ్యలక్ష్మి, సంగీత, స్వప్నశ్రీ, నసిరోద్దీన్, నాగరాజు, పీర్ సింగ్, కొమ్మ శ్రీనివాస్, వాసు, సుదీర్ రెడ్డీ, శివరాం లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన ఎంపీడీఓ సుధాకర్

**జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)**



అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను మండల ఎంపీడీవో సుధాకర్ శుక్రవారం గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ ను అడిగి పరిశీలించారు. మాచునూర్ పాటు ప్యాలారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరా లను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఎంపీడీవో కార్యదర్శి రాజ్ కుమార్ స్వయంగా దరఖాస్తు దారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్లో వివరాలు నమోదు చేయించారు. ఇప్పటివరకు ఎంత మంది దరఖాస్తుదారుల వివరాలను సర్వే యాప్లో అప్లోడ్ చేశారు. ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయని వివరాలు ఆరా తీశారు.

## 110 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

**జహీరాబాద్, జనవరి 03(ప్రజా జ్యోతి న్యూస్)**



సంగారెడ్డి హైదరాబాద్ నుంచి ముంబాయికి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న 110 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి లోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసులు నిర్వహించిన మెగా వెహికల్ చెకింగ్ లో సుమారు 30 లక్షల విలువ గల 110 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నమ్మదగిన సమాచారం శుక్రవారం తెల్లవారు జామున జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావ్, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, సబ్-డివిజన్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ శివారులో గల పాత ఆర్టీవో చెక్ పోస్ట్ సమీపంలో ఎన్.హెచ్.65 బై పాస్ రోడ్డు పై మెగా వెహికిల్ చెకింగ్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి ముంబై వైపు వెళ్తున్న ఒక కారును ఆపడానికి ప్రయత్నించగా ఆ కార్ డ్రైవర్ తన కారును ఆపకుండా పారిపోతూ కొద్ది దూరం వెళ్ళి కారును వదిలి అందులో ముగ్గురు వ్యక్తులు పారిపోగా, ఇద్దరు వ్యక్తులు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. జహీరాబాద్ శాంతి నగర్ కు చెందిన మహమ్మద్ అక్బర్, మహమ్మద్ సల్మాన్ లను అరెస్టు చేయగా, వీరి అన్న ఇస్మాయిల్ అతని అనుచరులు మహబూబ్, రజాక్ లు పరారీలో ఉన్నారని తెలిపారు. అక్రమంగా గంజాయి తరలింపును నవాజ్, షబ్బీర్ ల ఆదేశాను సారం, వారు ఇచ్చిన మారుతి షిఫ్ట్ కార్ నెంబర్ ఎంహెచ్ 43 ఎక్స్ 4796 గల దానిలో ఒరిస్సా బోర్డర్ ఉండి 110 కిలోల ఎండు గంజాయిని తీసుకొని వస్తూ ఉండగా, నవాజ్, షబ్బీర్ ముందు సిల్వర్ కలర్ ఇన్నోవా కారులో సిగ్నల్ ఇస్తూ వెళ్తుండగా వారిని వెంబడిస్తూ ముంబైకి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని తెలిపారు.

# బషీరాబాద్ మండలంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బషీరాబాద్ జనవరి 3 ప్రజా జ్యోతి

భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయులు సంఘసంస్కర్త శాంతి క్రాంతి తల్లి సావిత్రిబాయి పూలే గారి జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన పట్ల ఉపాధ్యాయులు రాజకీయనాయ లు యువకులు హర్షం వ్యక్తం చేశారు. బషీరాబాద్ మండలంలో మైల్వార్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు బిచ్చిరెడ్డి, నగేష్, నరహరి, గ్రామ పెద్దలు గ్రామ యువకులు ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం చేయడం జరిగింది. బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంపీపీ ఎస్ పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శేషగిరి టీచర్ ఆధ్వర్యంలో మహిళా టీచర్లకు సాజిద మేడం, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ శ్రామణి టీచర్ ను పలువురు మహిళల ఉపాధ్యాయులకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించడం జరిగింది. కాశీంపూర్ మల్కన్ గిరి పాఠశాలలో మహిళా టీచర్లకు బాలకృష్ణ గ్రామ యువకుల ఆధ్వర్యంలో శాల్వా పూలమాలతో సన్మానించారు. కొర్విచెడ్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయులు శేషగిరి, నరసింహారెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని




రాష్ట్రప్రభుత్వం ప్రకటన చేయడంతో చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలకు చదువుకునేందుకు సావిత్రిబాయి పూలే పాఠశాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. తన భర్తతో కలిసి సత్యశోధక్ సమాజం స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను కుల నిర్మాణం రూపుమాపుటకు ఎంతో శ్రమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి ఎంపీడీవో విజయలక్ష్మి



మోమిన్ పేట జనవరి 3 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రతి ష్టాత్మకంగా నిర్వహించాలని ఎంపీడీవో విజయ లక్ష్మి సూచించారు శుక్రవారం మోమిన్ పేట్ మండల పరిధి లోని మొరంగ పల్లి వేల్చాల్ గ్రామాలలో ఎంపీడీవో విజయలక్ష్మి వెరిఫికేషన్ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో వచ్చే విధంగా చూస్తామని ఆమె అన్నారు అధికారులు సర్వేలో అడిగిన సరిగా ఇచ్చి మీ ఇండ్లు వచ్చే విధంగా చూసుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు

# పల్లె దొంగలను పట్టుకుంటాం 4 ఇండ్లలో చోరీకి యత్నం

-ఓ ఇంట్లో తులన్నర బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు

-దొంగతనానికి గురైన ఇండ్లను పరిశీలించిన తాండూర్ డిఎస్పి, రూరల్ సిఐ

తాండూర్ జనవరి 3 ప్రజా జ్యోతి :-

తాండూరు మండలం కోణాపూర్ గ్రామంలోని నాలుగు ఇండ్లలో దొంగతనాలు జరిగినట్లు వచ్చిన సమాచారం మేరకు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్ శుక్రవారం రోజు ఆ ఇండ్లను పరిశీలించారు. గురువారం రాత్రి గ్రామానికి చెందిన బంటు నర్సింలు ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు రావడంతో కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టగా మరో మూడు ఇండ్లలో కూడా దొంగతనం జరిగినట్లు విచారణలో తేలిందని ఎస్సై వివరించారు. రాత్రి వేళలో చోరీకి వచ్చిన ఓ అనుమానితుడు ఇండ్ల పక్కన వేసిన సీసీ రోడ్డుపై నుంచి నడుచుకుంటు వెళ్లినట్లు కాలి ముద్రలు ఉండటంతో దొంగతనానికి పాల్పడిన వ్యక్తులవేనా అనే దానిపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు . ఈ సందర్భంగా తాండూర్ డీఎస్పీ



బాలకృష్ణ రెడ్డి,సిఐ నాగేష్ మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడి పల్లెటూరి దొంగలను త్వరలోనే పట్టుకుని కటకటాలోకి పంపిస్తామని హెచ్చరించారు. పల్లెటూరి ప్రాంతాలలో దొంగతనాలు తక్కువ స్థాయిలో జరుగుతాయని పేర్కొన్నారు. తెలిసిన వ్యక్తులకే ఇక్కడి ప్రాంతాలపై అవగాహన ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.

# ఆదర్శనీయమైన ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

-మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

-బాలికల చదువు కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

-పాఠశాల ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయ స్వామి, నాగప్ప

తాండూరు జనవరి3 ప్రజా జ్యోతి :



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను తాండూరు మండలం జినుగుర్తి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మృత్యుంజయ స్వామి హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు జయశ్రీ, భాగ్యశ్రీ స్వప్నకు మారీలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి రోజును ఇంత సంతోషంగా పండుగను తలపించే విధంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించు కొని తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మతల్లి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు, స్థానిక నాయకులు గోవింద్, మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తుల్జమ్మ, ఉపాధ్యాయులు డి రవీంద్ర కుమార్, నారాయణ గౌడ్, భాను ప్రకాష్, నర్సింలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కాడెద్దు మృతి

-కౌలు రైతుకు లక్ష పదివేల రూపాయలు నష్టం

-ప్రభుత్వం ఆదుకుని ఆర్థిక సాయం చేయాలని పలువురు రైతుల డిమాండ్

తాండూర్ జనవరి 3 ప్రజా జ్యోతి :



వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం బిజ్వార్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మేతకు వెళ్లిన ఓ ఎద్దు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. వివరిలోకి వెళితే బిజ్వార్ గ్రామానికి చెందిన బ్యాగరీ గోపాల్, తండ్రి వెంకటయ్య తో కలిసి అదే గ్రామానికి చెందిన జక్కేపల్లి వెంకటలక్ష్మి వెంకట్ రెడ్డి కి చెందిన 8 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి పొలంలో శ్రీ పత్తి పంట సాగు చేశారు అదే క్రమంలో శుక్రవారం రోజు రెండు ఎడ్లను పంట సెల్లో మేత కోసం వదిలామని చెప్పారు. భూమికి రెండు మీటర్ల ఎత్తులో వ్రేలాడుతున్న విద్యుత్ తీగల కింది భాగంలో మేత మేస్తుండగా ఓయద్దు తోక జాడించడంతో పైన ఉన్న విద్యుత్ తీగల కు తగిలి షాక్ తో అక్కడికక్కడే మృతి చెందిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యవసాయం కోసం రెండు సంవత్సరాల క్రితం రెండు ఎడ్లను రూ లక్ష 10 వేల చొప్పున రెండు ఎడ్లను రెండు లక్షల 20వేల రూపాయలకు కొనుగోలు చేశామని చెప్పారు. పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని స్థానిక లైన్మెన్ తో పాటు విద్యాశాఖ అధికారులకు మొరపెట్టుకున్న కనికరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే రూ 1,10 వేల విలువ చేసే ఎద్దు మృతి చెందిందని స్థానిక రైతులు సైతం విద్యుత్ శాఖ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. కౌలుకు చేసుకున్న భూమిలో రైతుకు తీరని నష్టం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం స్పందించి రైతుకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## సంక్రాంతి సంబరాలు విజయవంతం చేయాలి

**– దూది శ్రీకాంత్ రెడ్డి**



సిద్దిపేట : (ప్రజా జ్యోతి )

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈనెల 5న సిద్దిపేటలోని హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించే సంక్రాంతి సంబరాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జ్ దూది శ్రీకాంత్ రెడ్డి కోరారు. శుక్రవారం హైస్కూల్ గ్రౌండ్ లో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం మహిళలకు ముగ్గుల పోటీలు, వంటల పోటీలు, భోగి మంటలు, దాండియా, సాయంత్రం యువకులకు, పిల్లలకు,పెద్దలకు కైట్ ఫెస్టివల్ ఉంటాయి అన్నారు. సంక్రాంతి సంబరాలలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసులు ఇలా అనేక కార్యక్రమాలు ఉంటాయి.అన్నారు. ఈ కార్యక్రమంలో బాసంగరి వెంకట్ ,కార్యక్రమం నిర్వాహకులు కటకం మానస, బొమ్మగోని పద్మ, గరిపల్లి తులసి, జోగిపర్తి హారిక, బుక్క స్వప్న, మద్ది అనిత, కళ్యాణి, పిన్న శిరీష, రాధిక తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే కు సీనియర్ సిటిజన్స్ నివాళులు



చేర్యాల :(ప్రజాజ్యోతి)

సంఘసంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండు వద్ద నందిని ఫోటో స్టూడియో యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల ప్రాంత సీనియర్ సిటిజన్స్ కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు పందిళ్ళ నర్సయ్య మాట్లాడుతూ.. మహిళలకు విద్యను నిషేధించిన కాలంలో ఎన్నో ఆటంకాలు ఎదుర్కొని స్త్రీలకు విద్యను అందించిన మొట్ట మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. నిరక్షరాస్యులైనటువంటి మహిళా లోకాన్ని అక్షరాస్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయురాలై అనేకమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్ది విద్యను విస్తరింప చేశారని, వితంతు బాల్య వివాహాలను నిర్మూలించి సంఘసంస్కర్తగా కీర్తి ప్రతిష్టలు గడించారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ బొలగం సత్యనారాయణ గౌడ్, బొమ్మగోని అంజయ్య గౌడ్, సింగీతం రామచంద్రారావు, కందుకూరి సిద్ధి లింగం, అందే అశోక్, ఇప్పకాయల పవన్, మీస పార్వతి, మీస సత్యనారాయణ, ఘనపురం యాదయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, విద్యార్థులు నందిని, రాజ్ నందన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వింపపడేలా మహిళలు చదువులో రాణించాలి

మోమిన్ పెట్ జనవరి 3 (ప్రజా జ్యోతి )



మహిళలకు చదువునందించిన మహా మహిళా సావిత్రిబాయి పూలే అని దేశం గర్వింపబడేలా మహిళలందరూ చదువులో రాణించాలని ప్రధానోపాధ్యాయులు అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండలంలోని కొత్త కోలుకుందే జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలమహిళ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్నారులు సావిత్రిబాయి పూలే ఉపన్యాసాలను ఇచ్చారు. మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ సావిత్రిబాయి సేవలను ఆయన జీవిత గాధను సమాజం కోసం మహిళల అభ్యున్నతి కోసం నిజ్ఞామార్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి పాటుపడ్డారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను నిర్మించాలనీ పోరాడిన మహిళ సావిత్రిబాయి పూలే అని ఆమె గుర్తు చేశారు. విద్యార్థులంతా ఆమె బాటలోనే నడవాలని సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. సావిత్రిబాయి పూలే అందించిన ఈ సదుపాయాలను స్త్రీలు చదువు కోసం ఆమె చేసిన కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. సమాజంలో స్త్రీలు గర్వంగా తలెత్తుకొని తిరగాలంటే ప్రతి మహిళ చదువును సంప్రదించి ఉన్నతమైన శిఖరాలను అవరోధించి ఉన్నతమైన స్థాయిలో ఉండే విధంగా ప్రతి మహిళ పట్టుదలతో చదువుకుని సమాజం పట్ల ఒక అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. చదువు జ్ఞానం నేర్చినప్పుడే మహిళ సమాజంలో గర్వింపబడుతుందని ఆమె విద్యార్థులకు తెలిపారు. అనంతరం కళాశాలలో ఏడవ తరగతి చదువుతున్న చిన్నారి సాహితి సావిత్రిబాయి పూలే వేషధారణతో అద్భుతంగా ఏకపాత్రాభినయం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల మహిళా ఉపాధ్యాయురాలు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..అదుపుతప్పి ఆటోల పైకి దూసుకెళ్లిన కారు

**– అక్కడికక్కడే ముగ్గురు మృతి**

**– ఆరుగురికి తీవ్ర గాయాలు**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)



నర్సాపూర్–హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఘటన స్థలంలో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. ఈ సంఘటన నర్సాపూర్ అటవీ ప్రాంత సమీపంలోని మేడాలమ్మ ఆలయం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం నర్సాపూర్ లో శుక్రవారం సంత కావడంతో కూరగాయలను అమ్మేందుకు హైదరాబాద్ నుండి నర్సాపూర్ కు వస్తున్న ఆటోలను నర్సాపూర్ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు అదుపుతప్పి అతివేగంగా ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో వెనకాలే ఉన్న మరొక ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో దూది ఐశ్వర్య, పాపగారి మనిషా, మరో విద్యార్థి మృతి చెందగా,ఆటో డ్రైవర్ కు కాళ్ళు విరిగాయి. మిగిలిన ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి కాగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రాథమికంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సింది.

# కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు

సిద్దిపేట :( ప్రజా జ్యోతి)




మున్సిపల్ కమీషనర్ అశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం ట్టణ వీధి విక్రయదారుల కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కూరగాయలు, పండ్లు అమ్మే వీధి విక్రయదారులు పట్టణ ప్రజలకు అసౌకర్యం కలిగేలా రోడ్లను ఆక్రమించకూడదని, రోడ్డుపై వైపుగా వచ్చి వ్యాపారాలు చేయకూడదని సూచించారు. అలా రోడ్డుపైకి వచ్చి వ్యాపారాలు చేయడం వలన యాక్సిడెంట్లు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వీధి విక్రయదారుల కొరకై ఏర్పాటు చేసినటువంటి కియోస్క్ లలో మాత్రమే వ్యాపారాలు చేయాలని అలా కాకుండా కొంతమంది రోడ్డుపై, ఫుట్ పాత్ పైన తోపుడు బండ్లు పెట్టుకుని వ్యాపారం చేస్తున్నారని దాని వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఫుట్ పాత్ లు, రోడ్ల పైన వ్యాపారాలు చేయొద్దన్నారు. ముస్థాబాద్ చౌరస్తా వద్ద త్రాగు నీటి సదుపాయం కలిస్తామన్నారు. కరెంటు వైర్లకు తగిలే చెట్ల కొమ్మలు తొలగిస్తామని తెలిపారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన, నాణ్యమైన పండ్లు, కూరగాయలు మాత్రమే విక్రయించాలాన్నారు. స్వీయ రక్షణ పాటించాలని. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడరాదు అని తెలిపారు వీధి వ్యాపారులకు ఏ మైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. హౌసింగ్ బోర్డ్ మార్కెట్లను సద్వినియోగం చేసుకొని కూరగాయలు, పండ్లు విక్రయించుకోవాలని అన్నారు సమావేశంలో డి ఈ ప్రేరణ, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సాయి కృష్ణ రమ్య,జ్యోతి, ట్రాఫిక్ పోలీస్ అధికారులు వి.రఘు , ఎ ఎస్ ఐ ఏం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నంగునూరు( ప్రజా జ్యోతి )

మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ఎండి ఇమ్రాన్, సాదుల పవన్ కుమార్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి మహిళల విద్య అభివృద్ధి కోసం విశేష కృషి చేశారన్నార అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే కు ఘననివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శమని అన్నారు. మహిళల హక్కులు, సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూల జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, నాగేష్, రాజు, బడే నవీన్, యాదగిరి, బద్దుల అజయ్, బొజ్జ గోపి, కృష్ణ, దాసరి నర్సింలు, రాజయ్య, శంకరయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్ష్య.. ప్రాణం తియాలకున్నాడు

- పక్కా ప్రణాళిక విషం కలిపి
- తిమ్మాపూర్ ఘటనపై పోలీసుల విచారణ
- ముగ్గురు నిందితులు అరెస్టు, రిమాండ్ తరలింపు
- సీఐ మహేందర్ రెడ్డి వివరాలు వెల్లడి



జగదేవపూర్, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)

భూ వివాదంలో అడ్డుగా వస్తున్నాడని కక్ష్య పెంచుకుని వారిని ఎలాగైనా తొలగించుకోవాలన్న ఉద్దేశ్యంతో మద్యంలో విషం కలిపి హత్యయత్నానికి ముగ్గురు వ్యక్తులు పాల్పడినట్లు గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జరిగిన ఘటనపై శుక్రవారం పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నీరుగంటి నర్సింలు, గరిదాను గోపీకి వ్యవసాయ పొలానికి వెళ్లే బాట విషయంలో పంచాయతీ ఉన్నది. కాగా గత రెండు నెలల నుంచి ఎలాగైనా నర్సింలును చంపితే సమస్య ఉండదని బావించిన గోపి నర్సింలును చంపితే సమస్య ఉండదని బావించిన గోపి నర్సింలును చంపాలని పథకం పన్నారు. పథకం ప్రకారం గత నెల 18న గజ్వేల్ వైన్స్ దుకాణంలో ఓసి మద్యాన్ని సిగ్నిచర్ మద్యం సీసాలో కలిపి, అదే సీసాలోని గడ్డి నివారణ కోసం తెచ్చిన పురుగుల మందును కలిపి నీరుగంటి నర్సింలు గుడిసెలో పెట్టారు. అనుమానం రాకుండా పేకాట ముక్కలు, తాగినా గ్లాసులు పెట్టి రాత్రి వెళ్లిపోయారు. విషం కలిపిన మద్యాన్ని 19న నర్సింలు తన బావి దగ్గర విద్యుల్ వైర్ల పనులు ముగించుకుని గుడిసెలోకి వెళ్లారు. గుడిసెలో మద్యం గల సీసాను చూసి రాత్రి ఎవరో తాగి వదిలివేశారని గమనించి తన మామ మెండే కనకయ్య, నీరుగంటి అయిలయ్య, నిరుగంటీ విఘ్నేష్ ను పిలిచి మద్యాన్ని తాగారు. విషం కలిపిన మద్యాన్ని తాగిన వారు ఆరోగ్యం క్షీణించడంతో గత నెల 23న గజ్వేల్ లో ప్రయివేట్ ఆసుప్రతికి చికిత్స కోసం వెళ్లారు. వైద్యులు పరీక్షించి మద్యంలో విషం కలిపారని చెప్పడంతో 20న మెండే కనకయ్య కుమారుడు ప్రవీణ్ జగదేవ్ పూర్ లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ చంద్రమోహన్ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేయగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గరిదాను గోపి, రాచమల్ల స్వామి, కొంతం అయిలయ్యను అదుపులోకి విషం కలిపి యాదగిరిగుట్టలో తలదాచుకున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు ముగ్గురు నిందితులను అదుపులోకి విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. వారిని అరెస్టు చేసి వారి నుంచి ఆటోను గ్లామర్ బైక్ ను, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రమోహన్, పోలీసులు పాల్గొన్నారు. సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్కు తరలించినట్లు తెలిపారు కార్యక్రమంలో ఎస్ఐ

# మఖ్తల్ లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహణ



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి):

మహిళ అభ్యుదయ వాది మొట్ట మొదటి జాతీయ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194 వ జయంతిని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా మఖ్తల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో చిత్ర పటానికి పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాలు అర్పించారు.సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జుట్ల చిన్న హన్మంత్ మాట్లాడుతూ సమాజాన్ని విద్య ద్వారా ప్రేమను పంచి ప్రేమ స్వరూపిణి గా పేరుగాంచారు అని పురుషాధిక్యత సమాజాన్ని తీవ్రంగా వ్యతిరేకించి సమసమాజ స్థాపన ఆనాడే పూలే దంపతులు బీజం వేశారు అని కొనియాడారు. సావిత్రి బాయి పూలే భారత దేశంలో మహిళలకు విద్య అందుబాటులో లేని సందర్భంలో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో విద్యను అభ్యసించి స్త్రీలు విద్యకు నోచుకోలేని ఒక విషాద సమాజంలో స్త్రీ విముక్తికి విద్య ఒక ఆయుధంగా పరిగణించి ఆధునిక విద్య నాటి మహిళలకు అందించి అనేక మంది స్త్రీల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు పేర్కొన్నారు. మహిళలు హక్కుల సాధనకు నేడు పోరాటం చేయడంలో పూలే దంపతులు సర్వం త్యాగం చేశారు అని నాటి సామాజిక సంప్రదాయ ఆచారాలు స్త్రీల సాధికారత కు అవరోధం గా ఉన్న సమయంలో పూనే లో బాలికల పాఠశాల నెలకొల్పడం నేటి బాలికల విద్య సంస్థలకు జీవం పోసినట్లు అయ్యింది అని బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి ని రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారిక ప్రకటన చేయడం హర్షించ దగ్గ విషయం అని సారాయి హనుమంతు ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమనికి విచ్చేసిన సాయిలు మేస్త్రీ బిల్డర్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జుట్ల సాగర్, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి జగధీశ్,రిపోర్టర్ కావాలి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సమాజం కోసం పనిచేయాలి

– భారత జాతీయ మహిళా సమాఖ్య కళావతమ్మ




వనపర్తి, జనవరి 03 (ప్రజా జ్యోతి):

సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ మార్పు, మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఈ కళావతమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ ఆఫీసులో ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళావతమ్మ మాట్లాడుతూ.. 1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలోని తొలి మహిళా టీచర్ గా చదువులు చెప్పారన్నారు. 20 పాఠశాలలు స్థాపించి దళితులు బాలికల విద్య కోసం కృషి చేశారన్నారు. స్త్రీ విద్య ద్వారా దేశ పురోగతి సాధ్యమవుతుందని భావించారన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, స్త్రీ విద్య కోసం ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని పనిచేశారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 ఆమె జన్మదినం సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ కో కన్వీనర్ శిరీష, నాయకులు జయశ్రీ, శ్రీదేవి, జ్యోతి, నాగమణి, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ రామ్, శ్రీహరి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ అక్షరాస్యతకు కృషి చేసిన గొప్ప మహ నీయురాలు సావిత్రిబాయి పూలే

– ఎస్ డి ఎం లా కాలేజ్ కరస్పాండెంట్ భాస్కర్

వనపర్తి, జనవరి 03 (ప్రజా జ్యోతి):



సమాజ మార్పుకు స్త్రీ అక్షరాస్యతకు తోడ్పడిన గొప్ప మహ నీయురాలు గా సంఘ సంస్కర్తగా సావిత్రి బాయి పూలే యొక్క ఆశయాల ను కొనసాగి ద్దామని ఎస్ డి ఎం లా కాలేజ్ కరస్పాండెంట్ భాస్కర్ అన్నారు. ఎస్ డి ఎం లా కాలేజ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని శుక్రవారం కళాశాలలో గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కళాశాల కరస్పాండెంట్ భాస్కర్, కళాశాల లెక్చలర్ నర్మద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ డి ఎం లా కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ మాట్లాడుతూ.. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా స్త్రీలకు విద్యను బోధించారు. 1848 లొనే పుణె లో మనువాద వ్యవస్థను ఎదిరించి స్త్రీలకు విద్యను అభ్యసించేందుకు ప్రత్యేక స్కూలు ఏర్పాటు చేశారు. భర్త జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక సమాజ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ప్లేగు వ్యాధి వచ్చి మరణాలు సంభవించినప్పుడు ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఎనలేని సేవా కార్యక్రమాలు చేసి చివరికి అదే ప్లేగు వ్యాధి సోకి తను మరణించిందని తెలిపారు. సమాజ మార్పుకు స్త్రీ అక్షరాస్యతకు తోడ్పడిన గొప్ప మహనీయురాలు గా సంఘసంస్కర్తగా సావిత్రిబాయి పూలే యొక్క ఆశయాలను కొనసాగిద్దామని, ఆమె స్ఫూర్తితో మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఎం లా కాలేజ్ విద్యార్థులు గోపాలకృష్ణ, జ్యోతి, శరత్, సుభాష్, భరత్, యశ్వంత్, బల్ రామ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

**– తన 24 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇంత దుర్భరమైన గ్రామాన్ని చూడలేదన్న మంత్రి జూపల్లి**

**– నిత్యం ప్రాణాలతో చలగాటమాడుతున్న భూత్పూర్ ముంపు గ్రామ ప్రజలు**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ రాజ్యంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మఖ్తల్ మండలం భూత్పూర్ ముంపు బాధిత గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుందని ఆబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మక్తల్ మండలంలోని భూత్పూర్ ముంపు గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలో ఇల్లిలు తిరిగి గ్రామస్తులు పడుతున్న కష్టాలు, ఇబ్బందులను చూసి చలించిపోయారు. ముంపు గ్రామాంలో ప్రజల దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, ఇళ్ళల్లో పాములు, తేళ్లు, ఊరి మధ్య బావిలో మొసలి ఉన్నా.. ప్రాణాపాయ స్థితిలో గ్రామస్తులు దినదిన గండంగా బతుకుతున్నారని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రికి వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. తాను 24 సంవత్సరాలుగా రాజకీయాలలో రాజకీయాల లో ఉన్నానని, కానీ ఇంతటి హృదయ విషాదకర వాతావరణం కలిగిన గ్రామాన్ని ఎక్కడ చూడలేదన్నారు. 20 ఏళ్లుగా ఇలాంటి దుర్భర స్థితిలో జీవనం సాగిస్తున్న గ్రామస్తుల ఓపికకు దండం పెడుతున్నానన్నారు. ఈ పరిస్థితి నుంచి తక్షణమే బయటపడాల్సిన అవసరం ఉందని, మన జిల్లా నాయకుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని, రాష్ట్రంలో దేశంలో ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం తమదన్నారు. ప్రజల బాధలు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ తో భూత్పూర్ ముంపు గ్రామం గురించి మాట్లాడానని మంత్రి తెలిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి ఒక కుటుంబానికి 200 గజాలకు తగ్గకుండా 30 ఫీట్ల రోడ్డుతో కలిపి ఎన్ని ఎకరాల స్థలం అవసరమో గుర్తించి వెంటనే భూసేకరణ చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ తో చర్చించి ఈ వారంలోనే భూత్పూర్ ముంపు గ్రామంపై సమీక్ష చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. భూత్పూర్ ముంపు గ్రామ ప్రజల విషయంలో తాము పట్టు వదలని విక్రమార్కుడిలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల పాటు తమకు పనిచేసే సమయం దొరకలేదని, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు, రెండు పర్యాయాలు అసెంబ్లీ సమావేశాలు కొనసాగడంతో సమయం దొరకలేదని తెలిపారు. భూత్పూర్ ముంపు గ్రామ ప్రజల సమస్య పరిష్కారం విషయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎంతో తపనతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో సన్నిహితంగా ఉంటారని మంత్రి తెలిపారు. కొత్త సంవత్సరంలో శు భాకాంక్షలు తెలపలేని పరిస్థితి ఉందని, ఇక్కడంతా అశుభమే కనిపిస్తోందని, ఈ కొత్త సంవత్సరంలో మీ కష్టాలు తీరుతాయని, మరోసారి గ్రామానికి వచ్చి శుభాకాంక్షలు చెబుతానని, మీ కష్టాలు ఈ కొత్త సంవత్సరంలో తీరాలని మంత్రి ఆకాంక్షించారు. కాగా అంతకుముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 20 ఏళ్లుగా ముంపు గ్రామాన్ని చూడడానికి ఏ మంత్రి రాలేదని, తొలిసారిగా మంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చారని, ఇక్కడి ప్రజల జీవన దుస్థితిని చూసిన ఆయనకు కళ్ళల్లో నీళ్ళు తిరిగే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తాను ఈ ఎన్ సీ లో మాట్లాడితే మంత్రి నిజమా అని అడిగారని, కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా గ్రామంలో తిరిగిన మంత్రి కి ప్రజల పరిస్థితి అర్థమైందని తెలిపారు. 120 జీవో పెండింగ్ పడిందని, ఇది వరకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కూడా ఈ ముంపు గ్రామాన్ని చూపించడం జరిగిందన్నారు. వార్ పుట్టింగ్ తో గ్రామాన్ని గట్టెక్కించాలని మంత్రిని కోరారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన మండ్ల దేవన్న



**వనపర్తి, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో తిరుమల హిల్స్ లో తూడి మేఘా రెడ్డిని శాలువతో సత్కరించి కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దౌర్జన్యాలు అక్రమాలు అవినీతి భూకబ్జాలతో 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాన్ని గత పాలకులు ధ్వంసం చేశారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మేఘా రెడ్డి మరింత ముందుకు వెళ్తుందని కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు అన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తూ ఏడాది ప్రభుత్వ పాలనలో నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి పరచి ప్రజల మనిషిగా నియోజకవర్గం అభివృద్ధి ఆశాజ్యోతి గా ఎమ్మెల్యే మేఘా రెడ్డి నిలిచారని దేవన్న నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాబోవు నాలుగేళ్లలో రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలో నిలబెట్టేందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి భగవంతుడు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని దేవన్న నాయుడు ఆకాంక్షించారు.

## బస్సులో మహిళ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**గద్వాల జనవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా నందిన్నె గ్రామం సమీపంలో ఓ మహిళ ఆర్టీసీ బస్సులో ప్రసవించింది. తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేటిదొడ్డి మండలానికి చెందిన ఓ మహిళను రాయచూరు జిల్లా బాయిదొడ్డి గ్రామానికి చెందిన నరేష్ తో వివాహమైంది. ఆరోగ్య పరీక్షల కోసం శనివారం గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి గద్వాల ఆర్టీసి బస్సులో వస్తున్న క్రమంలో కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామం వద్ద పురిటినొప్పులు మొదలయ్యాయి. దీంతో విషయాన్ని తోటి ప్రయాణికులకు తెలిపింది. వెంటనే డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలిపాడు. పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో బస్సులోని మహిళలందరూ కలిసి ఆమెకు పురుడుపోశారు. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. సమాచారం అందుకున్న 108 వాహనం అక్కడి చేరుకొని మహిళను, పాపను గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ఆర్టీసి బస్సు డ్రైవర్ జివన్ గౌడ్, కండక్టర్ కిశోర్ ను ప్రయాణికులు అభినందించారు.

# అడ్డాకుల పాఠశాలలోఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**అడ్డాకుల, జనవరి 03 (ప్రజా జ్యోతి)**

సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అడ్డాకుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపు కున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించు కొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి నందున తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీ.ఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో మండలం లోని అన్ని ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 18 మంది మహిళా ఉపాధ్యాయులకు జడ్.పి.హెచ్.ఎస్ అడ్డాకుల పాఠశాల ఆవరణలో ఎంఈఓ వి.కురుమూర్త చేత ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ కురుమూర్తి మాట్లాడుతూ బాలికల విద్య కోసం, నిమ్నవర్గ, శూద్రుల హక్కుల కోసం, మహిళా సాధికారిత సాధించడానికి ఎన్నో అవమానాలు ఎదుర్కొని సాంఘిక సంస్కరణ ఉద్యమాలు చేసిన దీర వనిత, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సన్మానం పొందిన వారిలో జ్యోతి, జి.హెచ్.ఎం.( అడ్డాకుల) రాజ్యలక్ష్మి, హెచ్.ఎం, (జడ్.పి.హెచ్.ఎస్ శాఖాపూర్) సరస్వతీ భాయి, పీఎస్ (హెచ్.ఎం శాఖాపూర్) ఉన్నత పాఠశాలల నుండి వి.మంజుల, (వ్యాయామ విద్య అడ్డాకుల) నీలిమ కుమారి, (రాచాల)శ్రీదేవి, (కందూరు) అరుణ, (కన్మనూర్) ప్రాథమిక పాఠశాలల నుండి భూదేవి, (అడ్డాకుల) సుమిత్ర, (శాఖాపూర్)చంద్రకళ, (పెద్దమునగల్ చెడ్) భాగ్యలక్ష్మి (కందూరు) కిరణ్మయి, (రామచంద్రాపూర్)మల్లీశ్వరి, (గుడిబండ) శాంతాబాయి (బలీదుపల్లి) రజిత (చౌడాయిపల్లి) లక్ష్మీ దేవమ్మ, (తిమ్మాయిపల్లి తాండ) సువర్ణ లత (బలిదుపల్లి) లత, (అడ్డాకుల) ఉన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేష్, జిల్లా కార్యదర్శి సుదర్శన్, కన్మనూరు జిహెచ్ఎం వి ప్రకాష్, టీ.ఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు నాగమద్దిలేటి, ప్రధాన కార్యదర్శి చిన్నయ్య, ఉపాధ్యక్షులు బాలచంద్రుడు, సువర్ణ లత, కోశాధికారి రామచంద్రయ్య, లతోపాటు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





గద్వాల జనవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):

భవిష్యత్తు తరాల కోసం తమ జీవితాలను త్యాగం చేసి మహిళల విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళా విద్యా వ్యాప్తికి అపార కృషి చేసిన సావిత్రిబాయి పూలే సేవలను గౌరవిస్తూ,తెలంగాణ ప్రభుత్వం ఆమె జయంతిని జనవరి 3న మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గద్వాల్ జిల్లాను విద్యా, అక్షరాస్యతలో ముందంజలో నిలపడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. చిన్నప్పటి నుంచి 10వ,తరగతి వరకు విద్యార్థుల జీవితంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే మార్గదర్శకత్వమే గుణం, స్వభావం, లక్ష్యసాధనకు బాటలు వేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారాని అన్నారు. ఉపాధ్యాయులు బాల్య వివాహాలను నిరోధించి, మహిళా అక్షరాస్యతను పెంచి, ఉపాధి పెంచే విధంగా పని చేయాలన్నారు. ఉపాధ్యాయులు రోల్ మోడల్‌లుగా ఉండాలని అన్నారు. ఒక అమ్మాయి చదువుతో, ఆ గ్రామం మొత్తం విద్యావంత మవుతుందని, విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,ఉపాధ్యాయుల కృషిని గుర్తించి,ప్రభుత్వం మహిళా టీచర్స్ డేను నిర్వహిస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం అన్ని రంగాలలో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. మహిళలకు గౌరవం దక్కే విధంగా ఉపాధ్యాయులు ఫ్యాక్టరీలుగా పని చేస్తే చాలామందికి విద్యను అందించిన వారు అవుతారన్నారు.గ్రామాల్లో బాల్య వివాహాలను నిర్మూలించేందుకు విద్య ఎంతో అవసరమని, ముఖ్యంగా జిల్లాలోని గట్టు, కేటి దొడ్డి గ్రామాలలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. సావిత్రిబాయి పూలే అనుభవించిన కష్టాలు ఈ రోజులలో లేవనదున, భవిష్యత్తులో జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలలో విద్యను వంద శాతం అభివృద్ధి పరచాలని కోరారు. డ్రాప్ అవుట్లు నివారించి, మహిళలను విద్య,ఉపాధి రంగాల్లో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగా రావు,గద్వాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడప్ప,జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ గని,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,అధికారులు, ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి
- మార్చాల గ్రామంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కల్వకుర్తి,జనవరి 3 ( ప్రజా జ్యోతి):

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారంకల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్చల గ్రామ టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాముద్దీన్ మహిళ టీచర్లకు శాలువాలతో ఘనంగా సత్కరించారు అనంతరం పెన్నులు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన మహనీయురాలు అని అన్నారు. ప్రజలందరూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ, మాజీ సర్పంచ్ వట్టపు కృష్ణయ్య, ఎంపిటిసి సంతోష మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ ఉపసర్పంచ్ రంగయ్య, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగమయ్య, కంకల శ్రీశైలం, సత్య పాల్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కిషోర్, గణేష్, అంజి,సాయిరాం, తాజుద్దీన్, నరేంద్ర చారి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

అలంపూర్ జనవరి,03(ప్రజా జ్యోతి):



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుల సావిత్రిబాయి పూలే జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళలు చదువుకోవాలనే లక్ష్యంతో సావిత్రిబాయి పూలే చేసిన సేవలను ఆమె కొనియాడారు. మహిళలు చదువుకోవడానికి,వారి అభ్యున్నతి కొరకు సావిత్రిబాయి పూలే దంపతులు ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని,ఎన్నో అవమానాలను,భౌతిక దాడులను గురి అయ్యారని గుర్తు చేశారు.మహిళలు చదువు కోసం పాఠశాల ఏర్పాటు చేశారని విద్యార్థులకు తెలిపారు.కళాశాల అధ్యాపకులు సుధారాణి,ఎన్. రాముడు,డి.రాజు,బి.రామచంద్రయ్య,వెంకటరాణి, రఘువీర్ కుమార్,ఎం. రాముడు,వేణుగోపాల్, రేణుక,అనూష, అధ్యాపకేతార సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులు 780 కేజీల నల్ల బెల్లం స్వాధీనం

కల్వకుర్తి, జనవరి 3 ( ప్రజా జ్యోతి) :



కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జెపి నగర్ తండా,భగత్ సింగ్ తండా,రాంనగర్ తండాలలో శుక్రవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో జెపి నగర్ తండాలో 26 బస్తాలలో నిల్వ ఉంచిన 780 కిలోల నల్ల బెల్లం స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల బెల్లం పానకం, పది లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసి, రెండు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా తండాలలో అక్రమంగా నాటు సారా కాస్తున్నారని సమాచారం మేరకు నల్ల బెల్లం సరఫరా, అమ్మకాలపై నిఘా పెట్టి విస్తృతంగా దాడులు నిర్వహించాడం జరిగిందన్నారు. ఎవరైనా నాటు సారాను తయారు చేసిన,అక్రమంగా సరఫరా చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై వివేక్, సిబ్బంది నార్యా, మహేష్, భీమమ్మ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణకు సన్మానం



కల్వకుర్తి, జనవరి 3 (ప్రజాజ్యోతి):

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షునిగా శుక్రవారం ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు హైదరాబాదు లోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణను, వైస్ ప్రెసిడెంట్ సిద్ద సూర్యప్రకాశరావును సెక్రటరీ ట్రెజరర్ లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రామకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణను, జిల్లా వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ను సత్కరించారు రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవలో ఆర్యవైశ్య మహాసభ సహకారం ఉంటుందని జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు సుదర్శన్ యాదనాగేశ్వరరావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు హకీమ్ రాజేష్ హరికృష్ణ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే కి ఘన నివాళి:లైన్మెన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ ఆధ్వర్యం



**గద్వాల,(ప్రజా జ్యోతి) జనవరి 03:**

జోగులాంబ గద్వాలజిల్లా పూడూరు గ్రామంలో, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో నందు సావిత్రి భాయ్ పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. లైన్మెన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ. .మహిళా అభ్యుదయం కోసం అహర్నిశలుశ్రమించి విద్యాభివృద్ధికి కృషి చేసిన మహిళామూర్తి సావిత్రి భాయ్ పూలే ఆమె చేసినటువంటి త్యాగం వల్లనే ఈసమాజంలో ప్రతి ఒక్కరం కూడా ఉన్నతమైన స్థానంలో ఉన్నాము ఆమె చేసినటువంటి త్యాగములను ప్రతి మహిళ కూడా గుర్తుంచుకోవాలి ఆమె పోరాటాల్లో కూడా వీర వనిత అని పేరుగాంచిన మహిళ మరియు ఆమె ఎక్కడ కూడా ప్రలోభాలకు లొంగకుండగా ధైర్యంతో ముందుకు వెళ్లిన మహిళ నేటి సమాజంలో కూడా ప్రతిమహిళ సావిత్రిబాయి పూలే లాగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎక్కడ లొంగకుండగా ముందుకు కొనసాగినప్పుడే సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేర్చిన వారుగా అవుతారు అనే విద్యార్థులకు తెలపడం జరిగింది.అనంతరం పూలే జయంతినీ పుర్కరించుకొని పాఠశాల లోని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ వేడుకలలో కుమార్, పాఠశాల ఉపాధ్యాయులువారి బృందం, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**కల్వకుర్తి, జనవరి 3 (ప్రజా జ్యోతి):**

సిసి రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎనిమిదో వార్డులో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు గోపిరెడ్డి రామిరెడ్డి, గోరేటి శ్రీనివాసులు, కిష్టయ్య, అబ్దుల్,ఖాదర్, శేఖర్, కాలనీవాసులు ఉన్నారు.

## గొప్ప సామాజికవేత్త సావిత్రిబాయి పూలే

**కల్వకుర్తి జనవరి 3 (ప్రజా జ్యోతి):**

గొప్ప సామాజికవేత సావిత్రిబాయి పూలే అని బీసీ సప్లై సాధన కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బిసి సబ్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహిళల పాఠశాలలను స్థాపించిందన్నారు ప్రతి ఆడపిల్ల చదువుకు నిరంతరం పాటుపడిన మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ నాయకులు మేకల శ్రీనివాసులు,రవి గౌడ్, గొడుగు భానుచందర్, తదితరులు ఉన్నారు.

# 9 నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న నూతన పోలీస్ కానిస్టేబుల్స్






**-కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో పదవ బెటాలియంలో పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమం**

**-ఉద్యోగాలు రాక ఎందరో మానసికంగా కృంగుతున్నారు కానీ మీరు వారి కన్నా అదృష్టవంతులు**

**-ప్రశాంతమైన వాతావరణంలో చక్కగా మీ డ్యూటీలు చేసుకుని మీ కుటుంబాన్ని నిర్మించుకోవాలి**

**-ఇంస్టాగ్రామ్,ట్విట్టర్ యూట్యూబ్ లాలో ఇతర చెడుఅలవాట్లకు బానిసై మీజీవితాలను నాశనం చేసుకోవద్దండి**

**అలంపూర్,డివిజన్ (ప్రజాజ్యోతి )జనవరి 03:**

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం ఎర్రవల్లి చౌరస్తా పదవ బెటాలియంలో 9 నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న నూతనంగాఎంపిక అయిన పోలీస్ కానిస్టేబుల్స్ పదవ బెటాలయంలో కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్టిజోన్ ఐజీ వి.సత్యనారాయణ గద్వాలజిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మల్టీ జోన్ ఐజీ,సత్యనారాయణ మాట్లాడుతూ,పోటీ పరీక్షలలో లక్షలమందితో పోటీపడి నూతనంగా ఎన్నిక అయి9నెలల కఠోర శిక్షణను పూర్తి చేసుకొన ములుగు,హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 522 మంది కన్నుల పండుగలాగా జరుగుతున్న దిక్షింత్ పరేడ్ కు నేను రావడం ఎంతో ఆనందంగా ఉందని నేటినుండి మీరు పోలీస్ విదులలోకి వస్తునందకుశుభాకాంక్షలు అని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో లా అండర్ ఎంత పకడ్బందీ ఉంటుందో అప్పుడే అన్ని రంగాలలో పెట్టుబడులు వచ్చియువతకుమర్రిన్ని అవకాశాలు వస్తాయని భావించి పోలీస్ రిక్రూట్ మెంట్ ప్రాసెస్ కు వెంట వెంటనే నోటిఫికేషన్ లు ఇవ్వడంజరుగుతుందని అన్నారు.పోలీస్ ఉద్యోగం ఎల్లప్పుడూసవాళ్లు త్యాగాలతో ముడిపడి ఇతరశాఖలకుభిన్నంగా ఉంటుందనిఅయినప్పటికీ ప్రజలుఎల్లప్పుడూ పోలీస్ నుండి ఇంకాఇంకా సేవలు కావాలని కోరుకుంటారని ఆదిశగామనంవారిఅంచనాలను అందుకునేలా సేవలు అందించాలని అన్నారు 9నెలలుగా అవుట్ డోర్ఇన్ డోర్, ఫైరింగ్ఉత్తమ శిక్షణ పొంది నేడువిధులలోకి చేరడంజరుగుతుందని శిక్షణ కాలంలో ఒక్కోసారి చిన్నచిన్న పనిష్మెంట్ లు ఇచ్చిన అవీనిజ జీవితంలో సహనంతో ఉద్యోగం చేసేలా నేర్చుకునేందుకు ఉపయోగపడతాయని అన్నారు, పోలీస్ శాఖలో చిన్నపెద్దా అనే తేడా ఉండదని దేని విలువదానికే ఉంటుందనీ అందరూ ప్రజలకు సేవ చేసేందుకేనని గుర్తించాలని అన్నారు ప్రతిభ ఆధారంగా వివిధ విభాగాలలోని యమించడం జరుగుతుందని ఒక్క సెకన్,ఒక్క మార్క్ తో ఉద్యోగంరాకమానసికంగాగురవుతున్న వాళ్ళను మీరూ ఎందరినో చూసి ఉంటారని వాళ్లకన్న మీరు ఎంతఅదృష్టవంతులోఆలోచించాలనిఅన్నారు కొత్తగాఉద్యోగాలలో చేరే యువత ఇంస్టాగ్రామ్ ట్విట్టర్,యుట్యూబ్ వాట్సాప్ వ్యామోహంలో పడి చుట్టూఉన్నాసమాజ పోకడలనుగమణించలేకపోతున్నారుతల్లితండ్రుల కష్టాలను మరవద్దు అనీ అన్నారు డబ్బుఆశలతో అంతర్జాల ఆటలకు పోయి చెడు వ్యసనాలకు అలవాటు పడికుటుంబమును చిన్నాభిన్నం చేసు కోవద్దని కుటుంబాలను రోడ్డు పాలు చేయొద్దని ప్రశాంత వాతావరణంలో ఉద్యోగాలు చేస్తూ మంచిగా కుటుంబాన్ని ఆర్థిక వ్యవస్థన ంనిర్మించుకోవాలని తెలిపారు. పదవ బెటాలియన్ కమాండెంట్ ఎన్.సాంబయ్య మాట్లాడుతూ, 9నెలలు అన్నిఆధునిక సౌకర్యాలు కల్పించి అవుట్ డోర్,ఇన్ డోర్,ఫైరింగ్లలో ఉత్తమశిక్షణ ఇవ్వడం జరిగిందని అందుకు అర్ ఐలు,అర్.ఎస్సైలు,శిక్షణ ఇచ్చే కానిస్టేబుల్స్ ఎంతో శ్రేమించారని అన్నారు రిక్రూట్మెంట్ కుటుంబ సభ్యుల సమక్షంలో 522 మందితో నిర్వహించిన దీక్షింత్ పరేడ్ కన్నుల పండుగల జరిగింది సాంస్కృతికకార్యక్రమాలు అందరినిఉత్సాహపరిచాయి,అనంతరం పరేడ్ కమాండర్,అవుట్ డోర్, ఇన్ డోర్,ఫైరింగ్,అల్ రౌండర్ లకు,శిక్షణ అందించిన అధికారులకు ఐజీ,జిల్లా ఎస్పీ మెమోంటోస్అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, పాణి,ఆర్ ఐ,ఆర్ఎస్ఐలు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**- రగవినోళ్ళ రాధా లక్ష్మారెడ్డి చేత మార్కెట్ చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా గవినోళ్ళ రాధా లక్ష్మారెడ్డి,వైస్ చైర్మన్ గా బి.గణేష్ కుమార్ తో పాటు డైరెక్టర్ల చేత జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణెమ్మ ప్రమాణస్వీకారం చేయించారు. మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గవినోళ్ళ రాధా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మార్కెట్కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. పాలవర్గ సభ్యుల సహకారంతో రైతులకు మార్కెట్ యార్డులో గిట్టుబాటు ధర అందించడంతోపాటు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పారేవుల విష్ణువర్ధన్ రెడ్డి, పసుల రంజిత్ రెడ్డి,సాలంబిన్ ఉమర్ బస్రవి,ఫయాజ్, ఎం.శ్రీనివాసులు,బాలప్ప ,నాగరాజు,మహేష్ ,ఆంజనేయులు , నాగప్ప, శంకర్ లింగం ,ఆంద్యాల జనార్ధన్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలి

**- డిప్యూటీ డైరెక్టర్,స్పెషల్ ఆఫీసర్ ఎం.లక్ష్మారెడ్డి**

**అలంపూర్,జనవరి 03(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతమును పెంచాలని, విద్యార్థుల సమయపాలన పెంచాలని ఇంటర్మీడియట్ కమిషనరేట్ డిప్యూటీ డైరెక్టర్,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఎం.లక్ష్మారెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్, డైరెక్టర్ కృష్ణ ఆదిత్య అదేశానుసారము జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీలలో భాగంగా శుక్రవారం అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించారు.అకాడమిక్ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులతో రివ్యూ నిర్వహించారు. కళాశాలలోని గ్రూప్ వైజ్ గా విద్యార్థుల సంఖ్యను, లాంగ్ అబ్సెంట్ విద్యార్థుల, డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలను తెలుసుకొని, వారిని కళాశాలకు రప్పించడానికి తీసుకోవలసిన చర్యలను, సలహాలు,సూచనలను ఇవ్వడం జరిగింది. సబ్జెక్టు వారిగా అధ్యాపకులతో సమావేశం నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి మార్గనిర్దేశం చేశారు. మ్యాథమెటిక్స్, సైన్స్ విద్యార్థులకు



ఎంసెట్ క్లాసులు తీసుకొని ర్యాంకులు వచ్చే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. కమిషనర్ ఆదేశానుసారము 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను క్రమము తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ విధంగా చేయడం వల్ల కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి, ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెరుగుతాయని అన్నారు.కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయరాజు,కళాశాల ప్రిన్సిపాల్ కె.పద్మావతి, అధ్యాపకులు సుధారాణి, ఎన్.రాముడు, డి రాజు, రామచంద్రయ్య, రఘువీర్ కుమార్, వెంకట రాణి, లైబ్రరీయన్ మదన్ మోహన్, మునిస్వామి,ఎం రాముడు, వేణుగోపాల్, రేణుక, అనసూయ, రాఘవేంద్ర, తిరుపాల్, షేక్షవలి విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**అలంపూర్, జనవరి (ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలో శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ఎంఆర్సి కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని 25 మంది మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం చాలా గర్వించదగ్గ విషయమని గుర్తు చేశారు. సమాజంలో మహిళల సేవలను కొనియాడారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.రమేష్ మాట్లాడుతూ ఆనాటి సావిత్రి భాయి పూలే కృషి వల్ల అణగారిన వర్గాల మహిళలు విద్యను అభ్యసించారని తెలిపారు. సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడుతూ, సమాజంలో మహిళా ఉపాధ్యాయుల యొక్క సేవలు ఎంతో విలువైనవని అన్నారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని



వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీరాముడు, జి.బయ్యన్న సీనియర్ నాయకులు మాబుసాబు, సుజ్ఞానం, వెంకటరాముడు, వెంకటస్వామి, మధు నాయుడు ,శాంసను ,ఎల్లా కృష్ణ, సుజాత, పద్మ ,అన్నపూర్ణ, మరియమ్మ, రేవతి, శ్రీలత, రాజేశ్వరి, ప్రియదర్శిని, అశ్విని, రహమతున్నీసా, షహీన్, హబీబా, సాజిదా, జోష్ణ దేవి,అస్ర సుల్తానా వివిధ పాఠశాలల మహిళ ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# వెట్టి చాకిరి నుండి చెంచు దంపతులకు విముక్తి

**- వెట్టి చాకిరి చేయిస్తే చర్యలు తప్పవు**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు**
**- చెంచు దంపతులకు 60 వేల డీడి అందజేత**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



వెట్టి చాకిరి నుంచి గుంపన్ పల్లి గ్రామానికి చెందిన, ఇద్దరూ చెంచు దంపతులకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల మేరకు ఇలా ఉన్నాయి అచ్చంపేట మండలం లోని గుంపన్నపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు చెంచు దంపతులకు చెంచు పలుగుతాండాకు చెందిన వ్యక్తి చెంచు దంపతులకు 15వేల అప్పుగా ఇచ్చి వారితో మూడు సంవత్సరాలుగా వ్యవసాయ పొలంలో ఆ దంపతులతో వెట్టిచాకిరి చేసుకుంటున్నాడు. అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం ద్వారా హైకోర్టు పరిగణలోకి తీసుకొని దీనిపై సమగ్ర విచారణ జరిపి వారికి న్యాయం చేయాలని ప్రధాన న్యాయమూర్తులకు సూచించడం ద్వారా వెట్టి చాకిరి చేస్తున్న వ్యక్తిపై నవంబర్ నెల 13న కేసు నమోదు కావడం అదే క్రమంలో నవంబర్ 14న వ్యక్తి చాకలి నుండి ఇద్దరు దంపతులకు విముక్తి కలిగించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు పేర్కొన్నారు. అనంతరం వెట్టి చాకిరి నుండి విముక్తి పొందిన చెంచు దంపతులకు ప్రధాన న్యాయమూర్తులు రాజేష్ బాబు సవిత సివిల్ కోర్ట్ జడ్జ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున చెంచు దంపతులకు 60,000 ఆ దంపతులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరైనా ఎంతటి వారైనా సరే భయభ్రాంతులకు గురి చేస్తూ .. వెట్టి చాకిరి చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

## సావిత్రిబాయి పూలే కి ఘన నివాళులర్పించిన మార్లబీడు గ్రామస్తులు

**గద్వాల,(ప్రజా జ్యోతి) జనవరి 03**



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో సావిత్రిబాయి పూలే కి ఘన నివాళు లర్పించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ. .ఈ భారత దేశానికి మొట్టమొదటి చదువుల తల్లిగా రావడం ఈదేశ ప్రజలకు విద్య అనేది తెలియదు కానీ సావిత్రిబాయి పూలే వలనే విద్య అభివృద్ధికి కృషి చేసినటువంటి మహిళ మూర్తి సావిత్రిబాయి పూలే సావిత్రిబాయి కి ఎన్ని ప్రలోభాలు వచ్చిన ఆమె ఎక్కడ కూడా లొంగకుండగా ముందుకు కొనసాగినటు వంటి వీరవనిత మహిళల సావిత్రిబాయి పూలే అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్, మారెప్ప, సాయిరెడ్డి, ఏసన్న, మల్లకల్, రవన్న కృష్ణ, మోష, రోషప్ప, ఆదాము, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**హుస్నాబాద్, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

సావిత్రిబాయి పూలే జనవరి 3 పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంతక పేటలో గురువారం మహిళా ఉపాధ్యాయురాలు వినతను సన్మానించి ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతుమోహన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యాభివృద్ధికి చేసిన కృషి మరుమలేమని అన్నారు. మహిళలను చైతన్యవంతులని చేయాలనే పట్టుదల తపనను అభినందించారు. బాల్యవివాహాలు అరికట్టడం, అస్పృశ్యత నివారణ కోసం మహిళల అభ్యున్నతి కోసం ఆమె చేసిన సేవలు మరవరానివన్నారు. పాఠశాలలోనే విద్యార్థులందరూ సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని తెలియజేసి ఉపన్యాసాలు ప్రసంగించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే 80 శాతం పూర్తి: సిర్గాపూర్ ఎంపీడీఓ

సిర్గాపూర్ జనవరి 03(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సిర్గాపూర్, మండల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సర్వే ఇప్పటికి 80% పూర్తి అయ్యిందని, ఇంకను 20% మిగిలి ఉండడంతో ఆదివారం తేదీ 05-01-25 నాటికి పూర్తి కావాల్సి ఉంది కావున సర్వే కానీ వారు ఎవరైనా ఉంటే సర్వే చేయించుకోగలరని అన్నారు. సర్వేకు ప్రజలు సహకరించాల్సిందిగా ఎంపీడీవో కోరారు.

## కలెక్టర్ ను కలిసిన టిఎన్జీవోలు



మెదక్ ప్రజాజ్యోతి :

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజును టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు పెన్నులు అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులకు వారి కుటుంబాలకు కలెక్టర్ రాహుల్ రాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగానికి తోడ్పాటును ఇస్తూ రాష్ట్రంలో మెదక్ జిల్లాను అగ్రస్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యండి ఫజాలుద్దీన్, కోటి రఘునాథరావు, నర్సాపూర్ యూనిట్ అధ్యక్షులు కే శేషాచారి, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

## తునికి నల్ల పోచమ్మ దేవాలయంలో ఘనంగా షష్టిపూర్తి కార్యక్రమం

– షష్టిపూర్తి చేసుకున్న దంపతులను ఘనంగా సన్మానించిన ముఖ్య నేతలు



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 03:

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తునికి నల్ల పోచమ్మ దేవాలయంలో దంపతులు షష్టిపూర్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,మండల కేంద్రానికి చెందిన కమలయ్య గారి శ్రీనివాస్,వెంకటేష్,ల మేనల్లుడు శివ్వంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎల్లంటి వినోద్ కుమార్ అత్తమామల షష్టిపూర్తి కార్యక్రమాన్ని వినోద్ కుమార్ దగ్గరుండి జరిపించారు. ఈ కార్యక్రమానికి వినోద్ కుమార్ బంధుమిత్రులు హాజరై షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,శివ్వంపేట పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరావు,పులిమామిడి నవీన్ గుప్తా,లు షష్టి పూర్తి చేసుకున్న దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్,ఇసారపు రాజు గౌడ్,సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్,షేక్ అలీ,బలవంత రెడ్డి,కమలయ్య గారి వేణు కుమార్,అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న జడ్చర్లకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి..

-7 నుండి 9 వరకు జడ్చర్ల ఎస్ వి కే యం పాఠశాలలో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక గణిత పర్యావరణ ప్రదర్శన

జడ్చర్ల : జనవరి 03(ప్రజా జ్యోతి)

జడ్చర్ల మండల పరిధిలోని ఎస్ వి కె ఎం పాఠశాల పోలేపల్లి సెజ్ లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ రాజ్య స్థరియా బాల్ వైజ్ఞానిక ప్రదర్శిని వెన్నెల 7 నుండి 9వ తేదీ వరకు జరగనున్నాయి ఇందులో భాగంగా ఈనెల 7న వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.. రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి సెజ్ లో నిర్వహిస్తున్న ఎస్ వి కే యం,నమిమ్స్ పాఠశాల లోగల సర్ జగదీష్ చంద్రబోస్ ప్రాంగణంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి ఇందులో భాగంగానే ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఎస్పీ విద్యాశాఖ అధికారులతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు వైజ్ఞానిక ప్రదర్శన స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులైన దామోదర రాజన్న జూపల్లి కృష్ణారావు ప్రణాళిక సంఘం చైర్మన్ చిన్నారెడ్డి తో పాటు జిల్లా



ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవుతారని వీరితోపాటు తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని జిల్లా మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# భారతదేశం లోనే ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే

హుస్నాబాద్, జనవరి 03 (ప్రజా జ్యోతి):

భారతదేశం లోనే ప్రముఖ సంఘ సేవకురాలు, తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రి బాయి పులే పుట్టినరోజు (జనవరి 03) వేడుకలను ఉల్లంపల్లి గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజిక సేవకుడు యువప్రతిభ యూత్ అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు గొప్ప స్థాయిలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దానికి కారణం విద్య అన్నారు. ఆ విద్యకు ఏ ఆడపిల్ల కూడా దూరం అవ్వకూడదని ఎవరైనా పేద ఆడపిల్లలు ఆర్థిక పరిస్థితి వల్ల చదువు దూరం అయ్యే పరిస్థితి ఉంటే తనకు తోచిన సహాయం చేసి వాళ్ళు చదువుకోడానికి కొంత అయిన సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం వీరన్న యాదవ్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి, వారి హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పులే అన్నారు. తన భర్త జ్యోతిబాపులే ను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించటానికి ఎంతో కృషి చేసారన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినం ఎంతో పర్వదినం అని కొనియాడుతూ ఆ రోజుల్లో స్త్రీలు కేవలం ఇంటి పనికే పరిమితం అయితే సావిత్రి భాయ్ తల్లి ముందడుగు వేసి చదువుని తనతో పాటు తోటి మహిళలకు విద్యాదానం చేసి ఈ భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా నిలిచారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు అందరూ అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. అంతటి మహిళా మూర్తి ప్లేగు వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు సేవచేస్తూనే మరణించిందని తెలిపారు. అంతటి మహానుభావులు అయిన పులే దంపతుల విగ్రహాలు



ఉల్లంపల్లి గ్రామంలో నెలకొల్పటం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సావిత్రి భాయి పులే జీవితం సమాజ సేవలో ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేస్తుంది అని ఉల్లంపల్లి యువకులు తెలిపారు. ఈ సందర్భంగా సావిత్రి భాయ్ పులే పుట్టినరోజు వేడుకలలో సుధగోని శ్రీనివాస్, కంది తిరుపతి రెడ్డి, వీరన్న యాదవ్, ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కానవేని శివకుమార్, గంపల శ్రీనివాస్, సుధగోని దినేష్, నాంపల్లి తిరుపతి, సుధగోని రాజు, స్కూల్ హెడ్ మాస్టర్ సాదిక్ మసారత్ అలీ, ఉపాధ్యాయులు లావుద్య కాళిదాసు, శ్రీమతి రచల్ ఇలియాస్, కరుణాకర్, లింగాల రాజు, అంగన్వాడీ టీచర్స్ నర్సింగోజు పద్మ, కోల శారద, బుర్ర శ్రీలత, కొత్తపల్లి సంధ్య, కొత్తపల్లి సుజాత, కానవేని మల్లయ్య, కొత్త తిరుపతి, కొత్తపల్లి వినోద్, నర్సింగోజు విజయ్, కానవేని ఒదయ్య, జేరిపోతుల రాజు, విద్యార్థి విద్యార్థినిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

హుస్నాబాద్, జనవరి 03 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలో సావిత్రి బాయి జయంతి వేడుకలను ప్రభుత్వ హైస్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ వెంకన్న హాజరు కావడం జరిగింది. చైర్ పర్సన్ మాట్లాడుతూ సావిత్రిబాయి చేసిన సేవలను గుర్తు చేస్తూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అన్నారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా



విశ్వసించారని గుర్తు చేయడం జరిగింది. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు వెల్లి విరియాలి.

- అభివృద్ధి సంక్షేమంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు సమిష్టిగా పని చేయాలి.
- 2025 ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు వెల్లివిరియాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, సంబంధిత కలెక్టరేట్ సూపరింటెంట్ సంబంధిత జిల్లా అధికారులు, టిజి ఓస్, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. పూల బొకేలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలనే కాంక్ష అభినందనీయమన్నారు. నోట్ పుస్తకాలు పెన్నులు అందించిన అధికారులు అభినందించారు. త్వరలోనే వాటిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వివిధ శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- సన్నధాన్యం పండించేలా ప్రాధాన్యత కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )03 జనవరి:

యాసంగి 2024-25 పంటలకు ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా చివరి వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్ ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, సంబంధిత అధికారులతో కలిసి శాసనసభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రబీ-2024-25 యాసంగి పంటలకు గాను జిల్లాలో ఉన్న మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ సింగూరు ద్వారా సాగునీరు అందించడంలో భాగంగా ఘన్ పూర్ ఆయకట్టు 21,625 హెక్టార్స్ సాగవుతుందని, విడతల వారీగా సాగునీరు అందించడంలో సింగూర్ వారికి అనుమతి కోసం లెటర్ ద్వారా పంపడం జరుగుతుందన్నారు. 16 జనవరి రోజునుండి మొదటి విడతగా సాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు జనవరి నుండి ఏప్రిల్ మాసం వరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద 10 చెరువులకు గాను 500 ఎకరాల



ఆయ కట్టుకు సాగునీరు అందుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో2694 మైనర్ ఇరిగేషన్ చెరువులకు గాను 1,25,138 ఎకరాలు సాగవుతుందని తెలిపారు యాసంగి రైతులు ఏ పంటలు పండించాలి సన్నధాన్యం పండించే విధంగా ప్రాధాన్యత కల్పించాలని సాగునీరు అందించడంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ఆర్ శ్రీనివాసరావు, డిఇ శివ నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )03 జనవరి



సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.



శివ్వంపేట,ప్రజాజ్యోతి,జనవరి 03:

శివ్వంపేట మండలం పరిధిలోని మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్ కుటుంబ సభ్యులను నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా,మండల పార్టీ అధ్యక్షుడు వై .రమణ గౌడ్ తో,తదితరులు పరామర్శించి ధైర్యం కల్పించారు. మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్,తండ్రి చంద్రయ్య శుక్రవారం నాడు ఉదయం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి,ఇంటికి వెళ్లి ధైర్యం కల్పించి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.అదేవిధంగా వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు కూడా అంత్యక్రియలో పాల్గొన్నారు. అదేవిధంగా సోమ అశోక్ అందరిలో కలుపుగోలుగా ఉండేవారు కాబట్టి ఆయన తండ్రి చంద్రయ్య అంత్యక్రియకులకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి,దొంతి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా,నాయకులు కత్తి గిరిబాబు, శ్రీను,సాబేర్,కైఫ్,తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఘనంగా సావిత్రి పూలే జయంతి

- శిక్షణ ఫౌండేషన్ జి రమేష్



పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా పరిగి మండలం కేజీబీవీ నస్కల్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించడం చాలా సంతోషమని, మహిళా ఉపాధ్యాయుల అందరికీ కూడా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి ఆంజనేయులు, బాలరాజు, కేజీబీవీ ఇన్చార్జి అనిత, శిక్షణ ఫౌండేషన్ మెంటార్ జి రమేష్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే సేవలు చిరస్మరణీయం

**- ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి**




**పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి):**

పరిగి పురపాలక కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ కమిషనర్ వెంకటయ్య తో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యను బలోపేతం చేసేందుకు ఆమె చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వేముల కిరణ్ కుమార్, ఎదిరే కృష్ణ, పురపాలక అధికారులు మేనేజర్ నరేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు






**దోమ జనవరి 03 (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని శుక్రవారం నాడు కొత్త కాలనీ చౌరస్తా దగ్గర సావిత్రి భాయి పూలే జయంతి వేడుక ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,చంద్రకాంత్ మాట్లాడుతూ...సావిత్రి భాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, రచయిత్రి స్త్రీలు విద్యను అభ్యసించడానికి మొదటి పాఠశాల ను స్థాపించడం జరిగింది.కుల వివక్ష ను నిర్మూలించడానికి మరియు నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఆమెను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మహేందర్,నరేష్,మొగులయ్య,ఎర్ర ఇస్తయ్య,గోవర్ధన్ ముదిరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే.






**- మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం**
**- త్వరలోనే బిసి కమ్యునిటీ హాల్ భవనం కు నిధులు మంజూరు చేస్తా**
**- ఏడుపాయలకు తొలిసారి ముఖ్యమంత్రి వచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే**
**- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

**మెదక్ (ప్రజాజ్యోతి )**

మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టి.ఎన్.జి.ఓ. భవనంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని అన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె "గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని పేర్కొన్నారు. ఆమె సేవలను గుర్తించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డిడబ్ల్యూఓ హైమావతి, బిసి కార్యదర్శి సుజాత, బిసి సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రకళ, బొద్దుల క్రిష్ణ, భీమరి శ్రీనివాస్, శంకర్ గౌడ్, మల్లేశం, రమేశ్, సిద్దు తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బొజ్జ పవన్, న్యాయవాది జీవన్ రావ్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేకర్, రాగి అశోక్, గోదల సాయి, మేడి మదుసూదన్, టిఎన్జిఓ సంఘం బాధ్యులు దొంతి నరేందర్, షమి, హఫీజ్ మొల్సాబ్, శేఖర్, సుప్రభాత్ రావ్, అమెర్, మన్సూర్, మైసన్, శ్రీకాంత్, ఉమర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**బిసి కమ్యూనిటీ హాల్ భవనం కు నిధులు మంజూరు చేస్తా**

సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు బిసి సంక్షేమ సంఘం సభ్యులు బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తానని ఆయన ప్రకటించారు.

**బార్ అసోసియేషన్ భవనం కొరకు నిధులు మంజూరుకు విజ్ఞప్తి....**

మెదక్ విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు మెదక్ బార్ అసోసియేషన్ సభ్యులు మెదక్ కోర్ట్ కాంప్లెక్స్ లో అసంపూర్తిగా ఉన్న బార్ అసోసియేషన్ (న్యాయవాదుల భవనం) కొరకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి పత్రాని అందజేస్తున్న మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. సుభాష్ చంద్ర గౌడ్ , న్యాయవాదులు జీవన్ రావ్, పిడి ఆనందం రావ్, భీమరి గణేష్ లు విజ్ఞప్తి పత్రాని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిధులను కేటాయిస్తానని హామినిచ్చారు.

**టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ.**

మెదక్ పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం టిపిటిఎఫ్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన10 మందికి ఒక్కరోజు జైలు శిక్ష

**-వెయ్యి రూపాయల చొప్పున జరిమాన విధించిన కోర్ట్**
**-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్**

**తాండూర్ జనవరి 3 ప్రజా జ్యోతి :**

గత నెల రోజుల కిందట తాండూరు పట్టణ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన పదిమందికి స్థానిక మున్సిఫ్ కోర్టు కేసును పరిశీలించిన పిదప ఒకరోజు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ 1000 రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3 కేసును పరిశీలించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమ హారతి, ఐఏఎస్ పోలీస్ లు నమోదు చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన పదిమందికి ఒకరోజు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారన్నారు. వివరాల్లోకి వెళితే గత నెలలో తాండూరు పట్టణ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన తాండూర్ కు చెందిన బాల కిష్టయ్య కు మూడు రోజులు జైలు శిక్ష విధించగా, తాండూరు మండలం కోటబాస్ పల్లికి చెందిన వద్దె మహేష్, పెద్దేముల్ మండలం హన్మాపూర్ కు చెందిన యాదగిరిలకు ఇద్దరికీ రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు చెప్పారు.మరో ఏడుగురిలో పెద్దేముల్ మండలం రేగొండి గ్రామానికి చెందిన రత్నం, కర్ణాటక రాష్ట్రం కల్లూరికి చెందిన పాండు గౌడ్,తాండూర్ పట్టణానికి చెందిన రియాజ్, కర్ణాటక రాష్ట్రం కర్చికాలం కు చెందిన రాజు, తాండూరు కు చెందిన సంజీవరెడ్డి,రామకృష్ణారెడ్డి, యాలాల మండలం బెన్నూర్ కు చెందిన నారాయణలకు ఒక్కొక్కరికి ఒక రోజు జైలు శిక్ష రూ 1000రూపాయల చొప్పున జరిమానా విధించారని ప్రకటించారు. అలాగే మరో ఏడుగురికి ఒక్కొక్కరికి రూ 1000 రూపాయల చొప్పున జరిమానా విధించారన్నారు. అదేవిధంగా తోపుడు బండి తో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న తాండూర్ పట్టణానికి చెందిన మాక్సూద్ అనే వ్యక్తికి రూ 500 రూపాయల జరిమానా అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి ఒక్కొక్కరికి రూ 2500 రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగిందన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం చాలా సంతోషం

**- మంచనపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి):**
చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే తెలంగాణా ప్రభుత్వానికి మంచనపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. 1818 జనవరి ఒకటి మహారాష్ట్రలో బ్రాహ్మణ మనువాద రాజ్యాన్ని పాలించిన పీష్వా రాజును ఓడించిన మహర్లు. తదనంతరం దేశవ్యాప్తంగా ఆంగ్లేయుల ఆధిపత్యం పెరిగిపోయింది మహారాష్ట్ర ఆంగ్లేయుల బానిసత్వంలోకి వెళ్ళింది అందుకు వ్యతిరేకంగా మహారాష్ట్రలో పెద్ద ఎత్తున పోరాటం జరుగుతున్న సమయంలో మహాత్మ జ్యోతిబాపూలే ఈ దేశంలో అన్ని అనర్థాలకు కారణం ఈ సమాజంలో అన్ని వర్గాలకు విద్య లేకపోవడం అని భావించి విద్య లేనందున– జ్ఞానం లేకుండ పోయిందని, జ్ఞానం లేనందున– నైతికత లేకుండా పోయిందని, నైతికత లేనందున –ఐకమత్యం లేకుండ పోయిందని, ఐకమత్యం లేనందున– శక్తి లేకుండ పోయిందని. శక్తి లేనందున– శూద్రులు అణిచివేయబడ్డారని సావిత్రిబాయి పూలే ఆనాడే గ్రహించారని మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. అనర్థాలు కేవలం ఆవిద్య వల్లనే జరిగిపోయాయని ఈ దేశ మూలవాసులకు, అన్ని వర్గాల స్త్రీలకు వేల సంవత్సరాలుగా విద్యను, ఆస్తిని ,అధికారాన్ని, దూరం చేసిన విషయాన్ని మొట్టమొదటిసారిగా ప్రశ్నించిన ధీరుడు మన జ్యోతిరావు పూలే అని అన్నారు. దేశంలో ప్రజలు అభివృద్ధి కాకపోవడానికి అణిచివేతకు అన్ని అనర్థాలకు విద్య లేకపోవడమేనని గుర్తించి విద్యను నేర్చుకోవాలని ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు 1842 లో విద్య నేర్పిన గురువు పూలేఅని, అణగారిన వర్గాలలో మొట్టమొదటి మహిళా విద్యార్థిని సావిత్రిబాయి పూలే అన్నారు. 1830 వరకు భారతదేశంలో అగ్రవర్ణ ,శుద్ర, మూలవాసి దళిత, స్త్రీలకు అస్సలు విద్యనే లేదు అంతకుముందు మనుధర్మ శాస్త్రం ప్రకారం స్త్రీ స్వతంత్ర మరహతి స్త్రీకు స్వేచ్ఛ, స్వతంత్రము లేదు అని కొన్ని వేల సంవత్సరాల నుండి మన ధర్మ శాస్త్రం ప్రకారం నడుస్తున్న సమాజాన్ని బ్రాహ్మణీయ మనువాద వ్యవస్థని బద్దలు కొట్టి విద్యను నేర్చుకున్న వీర వనిత చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. అసత్యంతో నిర్మాణమైన సమాజ వ్యవస్థలో సత్యాన్ని శోధించడానికి 1873న సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కొరకు అసమాన బ్రాహ్మణీయ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, అట్టడుగు వర్గాలు, మహిళలకు హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజం కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆదిపత్య వర్గాలను



ధిక్కరించిన ధైర్యశీలి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. పురాతన కట్టుబాట్లను, సాంప్రదాయాలను నేటి ఆధునిక సమాజంలో పునరుద్దరించాలనే మనువాదపు విధానాలను వ్యతిరేకిస్తూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ముఖ్యంగా అన్ని వర్గాలలో ఉన్న మహిళలకు పాఠశాలను ప్రారంభించి ఒక సమాంతరమైన వ్యవస్థను నడిపిన పుణ్య దంపతులు మహాత్మ జ్యోతిబా పూలే దంపతులు వేరు 1846 నుండి 1876 వరకు 50 పైచిలుకు పాఠశాలలను స్థాపించి అన్ని వర్గాల కులాల, మతాల, మహిళలకు విద్యను అందించిన గొప్ప విద్య ప్రదాతలు ఈ దేశంలో భూమిపైన నడయాడినటువంటి తమహనీయురాలు సావిత్రిబాయి పూలే, 1868 నుంచి సావిత్రిబాయి పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసింది. తన భర్త జ్యోతిబా పూలే చనిపోయినప్పుడు భారతదేశ చరిత్రలో మన ధర్మ శాస్త్రానికి, బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా షసభ్య సమాజం మార్పు కోసం భర్త చితికి భార్య .నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి నాంది పలికిందని అన్నారు.పూలే చనిపోయిన తర్వాత అతని పోరాటాన్ని తన భుజస్కందాలపై వేసుకొని ముందుండి సత్యశోధకు సమాజం నడిపించడం జరిగింది. అదే సందర్భంలో 1897లో పూణే నగరాన్ని మరొకసారి ప్లేగు వ్యాధి వణికించింది సావిత్రిబాయి పూలే ప్లేగు వ్యాధితో బాధపడుతున్నటువంటి ప్రతి ఒక్కరికి తన కొడుకు యశ్వంత్ తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవ చేయడం జరిగింది అదే ప్లేగు వ్యాధి సావిత్రిబాయి పూలే కు సోకి చివరికి 1897 మార్చి 10న మరణించారని అన్నారు. ఈ దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం అందరి కోసం పాటుపడినటువంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అదేవిధంగా మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విద్య కోసం ఎంతో పోరాటం చేసి మనకు విద్యను అందించడం జరిగింది. వీరి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు హక్కులు కల్పించడం జరిగిందని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మంచనపల్లి శ్రీనివాస్ కోరుకుంటూ మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన పిఏసియస్ చైర్మన్ గా బాధ్యత లు స్వీకరించిన యాదవరెడ్డి

**దోమ జనవరి 03 (ప్రజా జ్యోతి) :**
మండల కేంద్రంలో శుక్రవారం నాడు నూతనంగా ఎన్నికైన పిఏసియస్ చైర్మన్ గూడూరు ఆగిరాల యాదవరెడ్డి మరియు డైరెక్టర్ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి వీరిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ..తనకు వచ్చిన ఈ చైర్మన్ పదవి ని భాద్యత యుతంగా నిర్వహిస్తానని చెప్పడం జరిగింది.రైతులకు సకాలంలో లోన్లు,విత్తనాలు,ఎరువులు అందేలా చూస్తానని సభాముఖంగా తెలియజేదం జరిగింది.అదేవిధంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి యాదవ రెడ్డి చాలా పనిచేశారని కావున తనకు తగిన గుర్తింపు ఇవ్వాలని చెప్పి ఈరోజు ఈ చైర్మన్ పదవిని ఇవ్వడం జరిగిందని కావున పార్టీ కి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో నే వెయ్యి కోట్ల నిధులు తీసుకొచ్చానని,అదేవిధంగా రానున్న రోజుల్లో పరిగి ప్రాంతానికి సాగునీటి కాలువను తప్పకుండా తీసుకురావడానికి కృషి చేస్తానని తెలియజేశారు.అదేవిధంగా ప్రభుత్వం



ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఉద్యోగాలు,చాలా సంక్షేమ పథకాలు అమలుచేసిందని,సంక్రాంతి తర్వాత రైతు భరోసా పథకం కింద సాగుచేసిన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఎన్ని ఎకరాలు సాగుచేస్తే అన్ని ఎకరాల కు రైతు భరోసా కల్పిస్తామని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశు రాం రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మరియు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పిఏసియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**- శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్**



**చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):**
తెలంగాణ శాసన సభాధిపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని శుక్రవారం వాళ్ల నివాసాలలో చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోకర్ అన్న గారి శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, యోజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, మొయినాబాద్ నాయకులు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి:

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**




**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):**
నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన అల్ ఇండియా యాదవ మహాసభ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి గౌరవ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. యాదవులంతా ఐకమత్యంగా ఉండాలని రాజకీయంగా ఆర్థికపరంగా ముందంజలో ఉండాలని తెలియపరిచారు. పాండవుల పక్షాన ధర్మం, న్యాయం ఉండటం వల్లనే శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన నిలబడ్డారని,యాదవులు కూడ శ్రీకృష్ణుని మార్గంలో పయనించి దేశం,సమాజం కోసం ధర్మం పక్షాన నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్,బొంతు శ్రీదేవి యాదవ్,ఐలేష్ యాదవ్,రాష్ట్ర యువజన కార్యదర్శి పోచబోయిన వినోద్ యాదవ్, అఖిల భారత యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యురాళ్లకు సన్మానం చేసిన కొండ విజయ్




**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):**

సావిత్రి భాయ్ పూలే జయంతి పురస్కరించుకుని చందానగర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల్లోని 4 ఉపాధ్యాయ రాళ్లకు సన్మాన చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి భాయ్ వృత్తిని చేపట్టడం, సావిత్రి భాయ్ జయంతి రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం తో పాటు మహిళా ఉపాధ్యారాళ్లను సన్మానించికోవడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సుభాష్, మహిళా ఉపాధ్యారాలు ఎంపీ విజయలక్ష్మి, ప్రీతి, కృష్ణ వేణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళ విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివి...

**-కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :**

బహుజన స్త్రీ జనోద్ధరణకు, దళిత మహిళా విద్యాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి ఆధునిక మహిళలకు సైతం అనుసరణీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంభంగా ఆయన మాట్లాడుతూ నాటి పురుషాధిక్య సమాజాన్ని, కులధోరణులను ఎదిరించి ఉపాధ్యాయు రాలిగా పీడిత తాడిత మహిళల విద్యా వికాసం కోసం తన సేవలు అందించిన సావిత్రిబాయి పూలే సేవలు నిరంతరం అనుసర ణీయమని రమేష్ అన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**- నర్సాయగూడ లో 20 లక్షల రూపాయలతో కలవర్టు నిర్మాణం**
**- 20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగ్ శంకుస్థాపన**
**- 99 లక్షలతో నష్కల్ బర్కత్ పల్లి రోడ్డు పై కల్వర్టు**
**- పరిగి - శాదనగర్, పరిగి - నస్కల్ నాలుగు లేన్ల రోడ్లు మంజూరు**



**పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి):**

పరిగి మండలంలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం పర్యటన ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అభివృధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా నస్కల్ గ్రామ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. నర్సాయగూడ లో 20 లక్షల రూపాయలతో కలవర్టు నిర్మాణం శంకుస్థాపన, ప్రారంభోత్సవం, 20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగ్ శంకుస్థాపన, 99 లక్షలతో నష్కల్ బర్కత్ పల్లి రోడ్డు పై కల్వర్టు నిర్మాణ శంకుస్థాపన చేశారు. కేజిబివి అదనపు తరగతుల నిర్మాణం మరియు సైన్స్ లాబ్ కొరకు 81 లక్ష రూపాయలతో శంకుస్థాపన చేశారు. పరిగి - శాదనగర్, పరిగి - నస్కల్ నాలుగు లేన్ల రోడ్లు మంజూరు అయ్యి టెండర్ పిలవడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మరియు మున్సిపాలిటీలో ప్రజలకు అన్ని వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజాపాలనలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు కలవట్లు, విద్యాభివృద్ధికి కావాల్సిన సదుపాయాలకు మరిన్ని నిధులు తెస్తానని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతు భరోసా, తదితర ఇచ్చిన హామీలు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు స్థానిక ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా నస్కల్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి వైఫ్ చైర్మన్ అయూబ్ జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, దండు అశోక్, చిన్న నరసింహులు, రాజ పుల్లారెడ్డి నస్కల్ గ్రామ వాస్తవ్యులు శ్రీధర్ మాజీ యంపిటిసి, ప్రేమలత, ఆనందం, గోవర్ధన్ రెడ్డి, మణికం, శశి కళ , మొహమ్మద్, సర్వర్, టపార్య నాయక్, అక్బర్, రామక్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజ

**- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన కందవాడ గ్రామం**
**- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిదాన ప్రాంగణంలో మాజీ ఎంపీటీసీ కావలి లక్ష్మీ రవీందర్ యాదవ్, కురువ మల్లేష్ ఆధ్వర్యంలో గురు స్వాములు ఉమాశంకర్ రెడ్డి, కే. పాండు యాదవ్ సమక్షంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే శరణమయ్యప్ప అంటూ వందల మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో కందవాడ గ్రామం మార్మోగింది. ఈ అయ్యప్ప మహా పడిపూజకు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు స్వాములు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములు మండలం రోజులు దీక్షలో నియమ నిష్టలతో ఉండి అయ్యప్ప స్వాములు పూజిస్తారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామస్మరణ భజన పాటలు భక్తి గీతాలు ఆలపించారు. అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అయ్యప్పస్వామి కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వాములకు భక్తులకు అన్నదన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, దేశమొళ్ల ఆంజనేయులు, మార్పల్లీ కృష్ణారెడ్డి, పెంటారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, గుడిపల్లి శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మైపాల్ యాదవ్, శబరీష భజన మండలి సురేష్ గౌడ్, విశ్వనాథ్, కుమార్, అయ్యప్ప స్వాములు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బైకు లారీ ఢీకొని మహిళకు గాయాలు కుడికాలు పై నుండి వెళ్లిన లారీ

**నందిగామ, జనవరి 03 (ప్రజాజ్యోతి):**

బైకు లారీ ఢీకొని మహిళకు గాయాలు అయిన సంఘటన కొత్తూరు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన చంద్రమ్మ తన కుమారుడు వెంకటేష్ బైక్ పై రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం షాపూర్ గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో కొత్తూరు మండలంలోని విజయలక్ష్మి గేటు వద్ద కొత్తూరు నుంచి వస్తున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ బైకు ని ఢీకొనగా చంద్రమ్మ కుడికాలు విరిగింది. కొత్తూరు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించారు పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.



# మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**– హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 03(ప్రజా జ్యోతి)**

భావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి కేంద్రీకరించాలని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు హితబోధ చేశారు.అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో కొందరు ఆకతాయిలు స్కూల్ పని వేళలు ముగిసిన తరువాత ప్రహరీ గోడ దూకి వచ్చి మద్యం సేవించడం సిగరెట్లు గుట్కాలు తింటూ స్కూల్ ఆవరణను అపరిశుభ్రం చేస్తుండడం, ఆవరణలో నీళ్ల ట్యాంకులకు ఉన్న నల్లాలు ధ్వంసం చేయడం,కిటికీ డోర్లు ధ్వంసం చేయడం,స్కూల్లోనే కొందరు హైస్కూల్ విద్యార్థులు బాత్రూం సాకుతో వెళ్లి బాత్రూంలలో సిగరెట్లు త్రాగుతున్నారని, స్కూల్ సిబ్బంది తోటి విద్యార్థులు ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడంతో ఈ విషయాన్ని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.దీనిపై స్పందించిన నాగరాజు గౌడ్ విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ కు చేరుకొని ధ్వంసం అయిన నల్లాలను,స్కూల్ ప్రహరీ గోడను హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్,స్కూల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆకతాయిలను కట్టడి చేసేందుకు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు.అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కేవలం పిల్లల చదువు కోసం సొంత ఊరు విడిచిపెట్టి నగరానికి వచ్చి తమ పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులు ఎందరో ఉన్నారన్నారు.పేద విద్యార్థులందరికీ విద్యనందించాలని తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలను యూనిఫామ్ మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తున్నారని, ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో ముందువరుసులో ఉన్నారని, ప్రభుత్వ బడుల్లో ఉన్నత విద్యను అభ్యసించి, అనుభవం సంపాదించిన ఉపాధ్యాయులు ఉంటారని వారి సంరక్షణలోనే విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని తాము పడుతున్న కష్టాలు తమ పిల్లలకు దరిచేర వద్దని, వారి రక్తాన్ని చెమటగా మార్చి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తారన్నారు.తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి ప్రతి విద్యార్థి చదువులో రాణించి తల్లిదండ్రుల ఆశయాలకు రూపం ఇవ్వాలన్నారు. మొబైల్ ఫోను ప్రతి వ్యక్తి జీవితంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, తల్లిదండ్రులు చెమటోడ్చి సంపాదించిన డబ్బులు ఫోన్ పే, గూగుల్ పే లలో ఉంటాయని, విద్యార్థులకు తెలియకుండా ఫోన్ లలో ఆన్లైన్ గేమ్ లు ఆడడం, తెలియకుండా వచ్చే లింకులను ఓపెన్ చేయడం ద్వారా దొంగలు మీ ఇంటికి రాకుండానే మీరు డబ్బులను పోగొట్టుకునే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థినిలు తమ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే అపరిచిత వ్యక్తులు ఫోటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ కు పాల్పడే అవకాశం ఉంటుందని కనుక విద్యార్థినిలు సోషల్ మీడియాలో ఫోటోలు అప్లోడ్ చేయొద్దు అన్నారు.ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. సిగరెట్లు బీడీలు గుట్కాలు గంజాయి వంటి చెడు అలవాట్లు కలిగిన వ్యక్తులకు దూరంగా ఉండాలని, ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించి ఉన్నత విద్యను అభ్యసించి ఆయా రంగాల్లో పేరు తెచ్చుకోవాలన్నారు. హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తమ విలువైన సమయాన్ని విద్యార్థుల కోసం కేటాయించి వారిని సన్మార్గంలో నడిపించేందుకు సూచించిన సూచనలు అమూల్యమైనవని ఈ సందర్భంగా స్కూల్ సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే...

**– కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...**



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :**

అనగారిన మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసి తన జీవితం అంకితం చేసిన మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యను అందించడంలో, సమాజంలో బహిష్కరణకు గురి అయిన భాగాలకు దళిత బహుజన స్త్రీ విద్యను అందించడంలో ముందున్నారని అన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలని, ఆమె భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాలికలకు పాఠశాలలు ప్రారంభించారని ఈరోజు సావిత్రిబాయి పూలే ని స్మరించుకుంటూ జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా పేర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలేబోయిన శ్రీనివాస్, పసుపులేటి ప్రసాద్, పాదం సూర్య అంజి, వెంకట్, ఆత్మూరి మోహన్, గంట నవీన్, బలిగేపల్లి శంకర్రావు, సయ్యద్ చాంద్ భాష, రాజు, మారుతి, పులగం సుబ్బు, శేఖర్ బాబు, వీర మహిళలు యాళ్ల శిరీష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్...

**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్ లో శుక్రవారం కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, ఏఈ రంజిత్, వర్క్ ఇన్స్పెక్టర్ వినాయకరావు తో కలిసి న్యూ అల్లపూర్ లో 40 లక్షల వ్యయంతో, 16 లక్షల వ్యయంతో కెసిఆర్ నగర్ లో జరుగుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో మంచినీటి పైప్ లైన్, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, గ్రేవ్ యార్డులు అధునాతన వసతులతో కూడుకున్నటువంటి అభివృద్ధి పరుచుకున్నామని ఇంకా మిగిలి ఉన్న పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించాలని కోరుతామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నసీర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...



**బాలానగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి) :**

ఆంగ్ల నూతన సంవత్సరం శుభ సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ ని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి బుకే అందించిన నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు నిర్వహించిన టి రామకృష్ణ కె చందు యాదవ్



**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):**

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్యదర్శి టి. రామకృష్ణ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా టి రామకృష్ణ మాట్లాడుతూ.. నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళ హక్కులె మానవ హక్కులను తొలిసారిగా నినదించింది.సావిత్రిబాయి పూలే కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అశ్విష్యుల మహిళా సకల హక్కుల కోసం పోరాటం సంకల్పిత అభ్యుదయ వాది ఆమె కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ మూర్తి సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సంప్రదాయను ఆధిపత్య వర్గాలను ధిక్కరించిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులు రాలుగా పాఠాలను ప్రారంభించిన దీశాలి. అంటరానితనాన్ని వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ న్యాయవాది. అన్నారు ఈ కార్యక్రమంలో కే వెంకటస్వామి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే చందు యాదవ్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. కే సుధాకర్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కూన కాసిం బిఓసి. కే శివకుమార్ ఏఐవైఎఫ్ కార్యదర్శి. ధర్మ తేజ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి. టీ నితీష్ ప్రెసిడెంట్ ఎస్.కొండలయ్య ఆటోరంగం బాలస్వామి.గోపి ప్రజానాట్యమండలి. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల విద్యా ప్రధాత సావిత్రిబాయి పూలే

**- ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**

**చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):**

అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించిన దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మహేష్, సమతా సైనిక్ దళ్ సంఘ నాయకులు ఏర్పుల మల్లేష్ అన్నారు.చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక



బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచనపల్లి రాంచందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి, చేవెళ్ల దిశా రిపోర్టర్ ఏర్పుల ఆనంద్, చేవెళ్ల ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్, ఖానాపురం భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు కార్మిక కర్షకులకు అండ ఎర్రజెండా

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**- జాల గూడెం గ్రామంలో సిపిఐ జెండా ఆవిష్కరణ**

**చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):**

అణగారిన వర్గాలకు కార్మిక కర్షకులకు వారి హక్కుల సాధన కోసం ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని జాల గూడెం గ్రామంలో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి అధ్యక్షతన సిపిఐ పార్టీ 100 వసంతాల ఉత్సవాలలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. దేశంలో ఎన్నో రంగురంగుల పార్టీలు వస్తుంటాయి పోతుంటాయి కానీ సిపిఐ పార్టీ మాత్రం సృష్టి ఉన్నంతవరకు మనిషిలో రక్తం ఉన్నంత వరకు బ్రతికే ఉంటుందని కష్ట జీవులకు ఎండిన డొక్కలకు కార్మిక కర్షక రైతులకు అండగా ఉండి నిరంతరం వారి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి సిపిఐ పార్టీ గొప్పదనాన్ని గ్రామ గ్రామాన



వాడ వాడల తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, బి కె ఎం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి, ఆశ వర్కర్ కళావతి విజయమ్మ లలిత, యశోద సుగుణమ్మ, వెంకటమ్మ, ఏఐటియుసి మండల నాయకులు యాదగిరి, శ్రీకాంత్ పెంటయ్య బీరప్ప, సత్తయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూరు హై స్కూల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 03( ప్రజా జ్యోతి )**

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు హై స్కూల్ లో భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, బడుగు జీవుల విద్యా దీపం సావిత్రిబాయి పూలే 194వజయంతిని పురస్కరించుకొని కుంట్లూరు ప్రధానోపా ధ్యాయురాలు అరుణ సురేఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అరుణ సురేఖ మాట్లాడుతూ బాలికల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాస్, రామ్మోహన్ రెడ్డి, మురళీకృష్ణ అరుణ సురేఖ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత మహిళ అని వారు కొనియాడారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, విద్యార్థిని కన్వీనర్ శ్రావణి,



పార్వతి,అంజిలు విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేసి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖను శాలువాతో సత్కరించారు.

## గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా సావిత్రిబాయి పూలే..

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి..**




**నందిగామ, జనవరి 03(ప్రజాజ్యోతి):**

గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా సావిత్రి బాయి పూలే అని షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి అన్నారు శుక్రవారం నాడు షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఉన్నత పాఠశాలల్లో మహాత్మా సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ఐఎన్ టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రఘు బస్వమప్ప కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం కొంకలచెన్నయ్య ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తి దాయకం : రవీందర్ యాదవ్

**మహిళల విద్యకు చేసిన కృషి మరవలేనిది**



**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):**

మహిళల విద్యకు సావిత్రి బాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తి దాయకమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పోరాటాలను, ఆమె సేవలను కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమెకు రవీందర్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. మొట్టమొదటి బాలికల పాఠశాలను ఆమె నెలకొల్పారని గుర్తు చేశారు.విద్యతోనే మహిళలకు సముచిత గౌరవం దక్కుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని వెల్లడించారు. సామాజిక సంస్కర్తగా,రచయితగా, స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైన నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలని తెలిపారు. ఆనాడే వితంతు వివాహాలు జరిపి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఆమె పోరాట పటిమ నేటి యువతకు ఆచరణీయమన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బాలికలు విద్యలో రాణించాలని రవీందర్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమం లో రవీందర్ యాదవ్ తో పాటు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు.. బాబు మెహన్ మల్లేష్ యాదగిరి దేవరాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలలో సావిత్రిబాయి పూలే ఒకరు...

**.-సావిత్రిబాయి పూలేను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి...**

**-అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...**

**-కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...**



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :**

సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం తన కార్యాలయంలో వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త కవి అని అన్నారు. భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమాతాబేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు(కే బి ఆర్), నసీరుద్దీన్, కిరణ్ నాయుడు, గిరి నాయుడు, రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీలు ఆవిష్కరణలకు కేంద్రాలు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**- ఐఐటీలు కేవలం విద్యా సంస్థలు కాదు... దేశ నిర్మాణ కేంద్రాలు**

**- అద్భుతమైన ఆవిష్కరణలకు వేదిక ఐఐటి హైదరాబాద్**

**- ఐఐటి హైదరాబాద్(కంది )లో ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ వర్క్ షాప్ ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి**



**సంగారెడ్డి, జనవరి 03, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఐఐటీలు అద్భుత ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాయి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఐఐటి హైదరాబాద్ (కంది) లో నిర్వహించిన ఆస్ట్రేలియా- ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఐటి హైదరాబాద్ అద్భుతమైన ఆవిష్కరణల కు చిరునామా గా మారిందన్నారు. ఐఐటి హైదరాబాద్ విద్యార్థుల, దేశ భవిష్యత్తుకు కలల కర్మాగారం అన్నారు.ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదు దేశ నిర్మాణానికి వేదికలు అని ఐఐటి హైదరాబాదులో ఇప్పటివరకు 11,500 పరిశోధన ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు మరియు స్టార్టప్పుల ద్వారా 1500 కోట్ల ఆదాయాన్ని ఆర్జించడం గొప్ప విషయం అన్నారు. ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ కింద మోనాష్ యూనివర్సిటీ సహకారంతో చేపట్టిన కార్యక్రమాలు కేవలం తెలంగాణకే కాదు భారతదేశానికే కాదు ప్రపంచానికే కీలకం గా మారనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకార స్ఫూర్తి కి అద్దం పడుతుంది అన్నారు.భారతదేశంలో ఐఐటీలకు ఆధ్యుడు మన దేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. ఐఐటీల ను ఆధునిక భారతదేశ దేవాలయాలుగా నెహ్రు అభివర్ణించినట్లు తెలిపారు. భారతదేశంలోసైన్స్ అండ్ టెక్నాలజీ పేదరికం, అసమాన తలపై పోరాడడానికి అవసరమైన సాధనాలుగా ఐఐటీలను నెహ్రూ పేర్కొన్నారు అన్నారు. ఐఐటి హైదరాబాద్ ఏర్పాటులో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కీలకపాత్ర పోషించారు.. వారి నాయకత్వంలో ఐఐటి హైదరాబాద్ కు పునాదులు పడ్డాయి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక గొప్ప రాజకీయ నాయకుడు తో పాటు గొప్ప సంఘసంస్కర్త అన్నారు రాష్ట్రంలో విద్య వైద్య సౌకర్యాల మెరుగు కోసం నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపడం కోసం విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. ఐఐటి హైదరాబాద్ ఏర్పాటు చేసే సమయంలో ఎమ్మెల్సీగా నేను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో క్లిష్టమైన ఖనిజాలను వెలికి తీసేందుకు సమర్థవంతమైన మార్గాలు కనుగొనడం, స్థిరమైన మైనింగ్ పద్ధతులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పరిశోధన. వాటి సంబంధిత సైన్స్ ఆధార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. క్లిష్టమైన ఖనిజాలు పారిశ్రామిక ముడి పదార్థాలు మాత్రమే కాదు అని అవి హరిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి ఉపయోగపడతాయి అన్నారు. సోలార్ పవర్ ప్యానెల్స్, విండ్ టర్బైన్లు, ప్రతి ఎలక్ట్రిక్ వాహనం, విద్యుత్తు నిల్వ బ్యాటరీలు వంటివి క్లిష్టమైన ఖనిజాల ద్వారానే తయారవుతాయన్నారు. 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీని భవిష్యత్తు ఇంధనం గా ప్రభుత్వాలు భావిస్తున్నట్లు తెలిపారు . ఆవిష్కరణల ప్రోత్సాహానికి సుస్థిరతకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది అన్నారు.ఐఐటీల ఆలోచనలు పరిశ్రమలను పునర్ నిర్వచిస్తాయి, ఆర్థిక వ్యవస్థలను పునర్మిస్తాయి అన్నారు. గ్రీన్ ఎనర్జీ, స్థిరమైన టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణలలో దేశంలో మొదటి స్థానంలో నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మూర్తి, డైరెక్టర్, గౌరవ అతిథి, హిల్లరీ మెక్‌గేచీ, కాన్సుల్ జనరల్, ఆస్ట్రేలియన్ కాన్సులేట్-జనరల్ బెంగళూరు, గోపాల్ బాగ్లే, భారతదేశ హైకమిషనర్, ఆస్ట్రేలియా (ఆన్‌లైన్), దినేష్ మహూర్, జాయింట్ సెక్రటరీ, గనుల మంత్రిత్వ శాఖ బలరాం నాయక్, సింగరేణి కాలరీస్ ,ప్రొఫెసర్ మోహన్ యెల్లిశెట్టి, మోనాష్వి విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ నరసింహ మంగదొడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ డి.శోభనకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు-25




**ముషీరాబాద్, జనవరి 03 (ప్రజా జ్యోతి) :**

మహిళల విద్యాభివృద్ధికి తన జీవితాన్ని దార పోసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ట్రిబ్యునల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయన్ ముదిరాజ్ అధ్యక్షతన నాంపల్లిలోని సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ లోని గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమములో ముఖ్య అతిథిగా విచ్చేసి ఓయూ జియోగ్రఫీ శాఖ ప్రొఫెసర్ డాక్టర్ అక్తేర్ అలీతో కలసి ప్రసంగించారు. విద్యారంగంలో 36 సం.లుగా సేవలు అందిస్తున్న విద్యావేత్త, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.శోభనకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు-25ను అందజేసి ప్రశంసా పత్రం, శాలువా జ్ఞాపిక పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఓయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం టెక్నికల్ ఆఫీసర్ డా.రవితేజ, కళాశాల సెక్రటరీ ఈ రాజేందర్ కుమార్, ప్రొఫెసర్ వీణపాని, డా.కే.రాధిక, డా.సారా నహీద్, డా.సిహెచ్ ఉమాదేవి, డా.సుబ్బారావు, ప్రొఫెసర్లు గీత, వనజ, డా.శ్రీవాణి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బత్తుల హేమంత్ పాల్గొని ప్రసంగించారు.

# మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):**

మాదాపూర్ శిల్పారామం లో శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా ఎస్ వి జి కళావర్షిణి మ్యూజిక్ అండ్ డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువులు, సంధ్య రాణి కోసూరు శిష్య బృందం కర్ణాటక గాత్ర కచేరి, మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్,భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.లిఖిత,హవీష్, కౌటిల్య వేణువు పై కమల్,బాలకృష్ణ, వరవీనా, కాలభైరవాష్టకం,శాన్వి,నిర్విజ్ఞా కీబోర్డ్ పై లింగాష్టకం, శ్రీ రామ శ్రీ రామ,తేజస్వి వయోలిన్ పై అచ్యుతం వందేమాతరం మొదలైన పాటలు పలికించారు. గాత్ర కచేరి లో సరళీస్వరాలు, అంబుజా వాసిని,జంట స్వరాలూ,గణేశా, స్వరపల్లవి,స్వరజతి, గోవిందాశ్రిత,అన్నమయ్య కీర్తనలు,మొదలైనవి హంసిని, జాహ్నవి, ఆర్నవి, హనుశ్రీ, యువన్,మాన్విత మొదలైన వారు ఆలపించారు.భరతనాట్య ప్రదర్శనలో గణపతి పాలయమాం ,గణేష కౌతం, వీణ పుస్తక దారిని, రామ రామ,విఘ్నారాజం భజే, దశావ తారం అంశాలను నిర్విజ్ఞా, ఖుషి,మనస్విని, హంసిక, సమన్విత, మిధున, శ్రీనిక, రుత్విక, తరుణీ, ఆర్వీ, జోషిత,కార్తీక మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.ముఖ్యస్ అతిధులుగా సురభి వాణి మ్మెల్సీ,లక్ష్మి ఐఏఎస్ విచ్చేసి కళాకారులకి జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర వల్లూరి క్రాంతి ని కలిసిన డాక్టర్ . పి సంజీవరెడ్డి



కల్హేర్ ర్.3. జనవరి. ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఏడు మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయి. మారుమూల ప్రాంతంగా ఉన్నందున గ్రామాలు. పలు మండలాలకు నేటి కూడా చెడిపోయిన రహదారులు చాలా బాగా పాడై ఉన్నాయని. అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారు. శుక్రవారం కలెక్టర్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో అన్ని శాఖల సమన్వయంతో పనులు అభివృద్ధి కీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పలు అభివృద్ధి పనుల్లో జరగబోయే పనుల గురించి చర్చించిన తెలిపారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలను మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మహిళ ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళలకు చదువు లేని రోజుల్లో ప్రత్యేక పాఠశాలలు పెట్టి మహిళలను సాధికారికత వైపు అడుగులేయించిన వీరవనిత సావిత్రిబాయి అని వారి సేవల్ని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి మహిళా శక్తిని చాటి దేశ పురోగతిలో పాలు పంచుకోవాలని సూచించారు. అట్టడుగు వర్గాల మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కేసారం గ్రామానికి చెందిన బక్కని లావణ్య శ్రీనివాస్ యాదవ్ దంపతులు మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా విద్య ప్రదాత సావిత్రిబాయి పూలే

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- అనంత నారీ చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):

మహిళ విద్య ప్రదాత వారి అభ్యున్నతి కోసం పోరాటం చేసిన సామాజిక సంఘసంస్కర్త విప్లవ కారిణి సావిత్రిబాయి పూలే అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో అనంత నారి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డిఓ చంద్రకళ పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అణగారిన వర్గాల ప్రజల జీవితంలో చీకటిని చీల్చి జ్ఞాన జ్యోతిని వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. లింగ వివక్షత కుల అసమానతులపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని అన్నారు. మహిళల కోసం పాఠశాలలను స్థాపించిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని మహిళలు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు.చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ మాట్లాడుతూ... మహిళల విద్య కోసం ఎన్నో అవమానాలు తట్టుకొని విద్యతోనే అసమానతలు తొలుగుతాయని నమ్మిన మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుంటూ ఉన్నత లక్ష్యంతో విద్యను ఆర్జించాలని సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా కష్ట పడాలని విద్యార్థినిలకు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మొహర్నిస మాట్లాడుతూ... ఉన్నత ఆదర్శాలను ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. సామాజిక కార్యకర్త వాణి సక్కుబాయి మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలని బాల్యం నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ సామాజిక సమానత్వంకై పాటుపడిన సంఘసంస్కర్త విద్యావేత్త సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళ లోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, జనార్దన్ చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్, బిజెపి యువ నాయకుడు వైభవ్ రెడ్డి, అనంత నారి చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, విజయ లక్ష్మీ భానుమతి మేఘన, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివి

- మహిళలు చదువుకోవాలి ముందుకు రావాలి
- అందరూ చదువుకోవాలని ఉద్యమాన్ని ప్రారంభించిన మహిళ సావిత్రిబాయి పూలే
- బీసీ సంఘం జిల్లా మల్లికార్జున్ పాటిల్

సంగారెడ్డి, జనవరి 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :

సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డిని పట్టణంలో గల మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళలు చదువుకోవాలని పాఠశాల ప్రారంభించి ఉపాధ్యాయుల ఆమె బోధన నిర్వహించారని కొనియాడారు .ప్రతి మహిళా చదువుకోవాలని, సంఘంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమెకు అభిలాషించారని తెలిపారు . ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్న అన్న విధంగా ప్రతి ఒక్క మహిళ చదువుకోవాలని , మహిళలు చదువుకున్న నాడు ఇంటితో పాటు సమాజాన్ని కూడా ఉద్ధరించడం జరుగుతుందని ఆయన ఆశ భవాని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు డి. కృష్ణయ్య, సుధాకర్ గౌడ్ , జగ్గు భాయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ప్రజలకు దుప్పట్ల పంపిణీ.

కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి )

నూతన సంవత్సరం సందర్భంగా బంగారు తెలంగాణ సంకల్ప శక్తి సేవా సమితి ట్రస్ట్ పంబి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నాడు అర్ధరాత్రి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో రోడ్లపై అనాధలుగా తిరుగుతున్న వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఏ ఆసరా లేని అనాధలకు అండగా ఉండి సహాయానందించడానికి మరిన్ని సంస్థలు ముందుకు రావాలని కోరారు. కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం అన్నారు.



# దరువు అంజన్నకు నంది అవార్డు

**-నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిన మోక్షిత సేవా సమితి**

**- కళా రంగానికి ఎనలేని సేవలు అందించిన అంజన్న ఏమ్మెల్యే పాల్వాయి హరీష్**

**- తెలంగాణ ఉద్యమంలో ఎనలేని కృషిచేసిన అంజన్న:అంతడుపుల నాగరాజు**

**- నిరుద్యోగ కళాకారులకు వెన్నుదన్నుగా నిలిచిన అంజన్న : అనుమోజ్ వెంకటేష్, కిరణ్**

కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి )

తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని, 1994 లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికీ పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న, నేడు నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని, వారికి ఉద్యోగాలు రావాలని వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్న ను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ, దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని, తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని, మారు మూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాడని, నిస్వార్థపరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు, అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రస్తావించిన విషయాలపై స్పందిస్తూ తప్పనిసరిగా నేను శాసనసభలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా మాట్లాడతానని ప్రభుత్వం పై వత్తిడి తెస్తానని అన్నారు, ప్రభుత్వం దగ్గర ఉన్న 720 మంది లిస్టులో అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా నేను ప్రతిపక్షంగా కోరుతానని అన్నారు.



తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న త్యాగం గొప్పది

తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న నిస్వార్థంగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారని ఉస్మానియా ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని తెలంగాణ రావడంలో కీలక భూమిక వహించారని అన్నారు, దరువు అంజన్న తో కలిసి నేను కొన్ని వందల ధూమ్ ధామ్ లో పాలుపంచుకున్నానని అంజన్న గానం చేసిన వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని, వీరులారా వందనం ప్రతి ధూంధాంలో తప్పనిసరిగా పాడామని, మా ఉమ్మడి అదిలాబాదు జిల్లా నుండి అవార్డు పొందడం గర్వంగా ఉందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రావడం ఖాయం

గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా మేము చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించే రోజులు దగ్గర పడ్డాయని, దానికి తార్కాణమే సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభలో ఉద్యోగాల గురించి ప్రస్తావించడం, అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాసనమండలిలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు అని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజ్ వెంకటేశ్ అన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నగరికంటి కిరణ్ మాట్లాడుతూ అనుమోజు వెంకటేష్ సారధ్యంలో గత పది సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా ఉద్యమాలు నడిపామని, మా ఉద్యమాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తానని పేర్కొనడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజన్న, మందమర్రి నరేష్, శశికుమార్ రెడ్డి, సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే

**ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్**



కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి )

జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మకాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో ఉన్న అసమాన తలపై పోరాటం నిర్వహించారు ఆడపిల్లల చదువు కోసం దేశంలోనే ప్రథమ ఉపాధ్యాయురాలిగా సేవలందించారు మహిళా విద్యతోటే సాధికారత వస్తుందని ఆమె అన్నారు సాంఘిక విప్లవ కారిణిగా సావిత్రిబాయి చేసిన సేవలు విలువ నది ఆడపిల్ల చదువుల ద్వారా జీవితాలను మార్పు చేసుకోవచ్చని విద్య ఉద్యమాన్ని నడిపిన చదువుల తల్లి తెలంగాణ ముఖ్యమంత్రి మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా సావిత్రిబాయి పూలే జన్మదినం ప్రకటించడం అరుదైన అని అన్నారు బడుగు బలహీన వర్గాలు చదువుతూనే రాణింపబడతారని ఆమె స్ఫూర్తితో ముందుకు పోవాలని కోరారు ఈ జన్మ దిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ గూడ వరమ్మగారు రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఏం జనార్దన్ యాదగిరి మహిళా నాయకులు మంగా సులోచన తిరుపతమ్మ బి పాష జార్జి తదితరులు పాల్గొని జయంతిని ఘనంగా నిర్వహించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్

**- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

మొయినాబాద్ జనవరి 03( ప్రజా జ్యోతి)



ప్రభుత్వ చీఫ్ విప్ గౌరవ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి. ఈరోజు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మరియు మొయినాబాద్ మండలం కనక మామిడి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల తేదీ 8 నుండి 10 వరకు జరిగే మహోత్సవం కి ఆహ్వాన పత్రికలు అందజేశారు మరియు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ గారు, మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్య, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , బాకరం వెంకట్ రెడ్డి , వెంకటాపురం మహేందర్ రెడ్డి, నవాబ్ పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, కార్యదర్శి ఉపేందర్ రెడ్డి , చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుక్కన్న శ్రీకాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ మాజీ మండల్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్. యువజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుత్బుల్లాపూర్ లో ఘనంగా సావిత్రి భాయి పూలే 194వ జయంతి

కుత్బుల్లాపూర్ జనవరి 3(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ రోడా మేస్త్రి నగర్ లో భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి మాతా సావిత్రి భాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మరియు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు,కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పక్షనేత చీఫ్ రాహుల్ గాంధీ బీసీ ల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నారని, బీసీ అభివృద్దే కాంగ్రెస్ పార్టీ కి ముఖ్యమని రాహుల్ గాంధీ మరియు , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ముఖ్యమని తెలిపారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళ,బీసీ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి పూలే దంపతులు చేసిన సేవలను కొనియడారు, అదేవిధంగా మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి భాయి పూలే దంపతులకు భారత దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న బిరుదును ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రి భాయి పూలే 194వ జయంతి కార్యక్రమం ను పురస్కరించుకుని సావిత్రి భాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటిచడం హర్షణీయం అని నరేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు,ఈ



కార్యక్రమంలో ,తెలంగాణ బీసీ యువజన సంఘం మేడ్చల్ అధ్యక్షులు అంబాదాస్ ముదిరాజ్,మేడ్చల్ జిల్లా మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు సరితా ముదిరాజ్,కొండపల్లి రజిత పటేల్ తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, ధనలక్ష్మి,తెలంగాణ బీసీ మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు ఉట్ల అశ్విని, కుమారి,మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సామల వెంకటేష్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు ఎస్. కె, అన్వర్ బాషా,,సత్యం, చాపర్తి కుమార్ గాడ్డే, కాంగ్రెస్ నేతలు జేమ్స్, శ్రవణ్, అమీర్ లు,గిరగాని భిక్షపతి గౌడ్, ఎర్ర శ్రీహరి గౌడ్ పలువురు నేతలు, ప్రముఖులు హాజరు అయ్యి ఘనంగా నివాళులు అర్పించారు

## మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావును కలిసిన మాజీ ఎమ్మెల్యే. యం భూపాల్ రెడ్డి.,



కల్హే ర్. 3. జనవరి. ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే. నేడు మాజీ ఆర్థిక మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టతపై హరీష్ రావు మాజీ ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు గోపాల్ యాదవ్, మహేశ్ యాదవ్, సంగారెడ్డి, గణేశ్. యువ నాయకులు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు

## శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

చైర్మన్ శ్రీ ఎల్గంటి మధుసూధన్ రెడ్డి తదితరులు



షాబాద్ జనవరి3(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి, టీపీసీసీ అధ్యక్షులు గౌరవ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎల్గంటి మధుసూధన్ రెడ్డి , టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రఘువీరా రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ తలారి మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కావలి చంద్రశేఖర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు ఓం ప్రకాష్ రెడ్డి ,ముంగి రఘుపాల్ రెడ్డి.

## షాబాద్ మండలం అస్పల్లిగూడ గ్రామంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

షాబాద్ జనవరి 3(ప్రజాజ్యోతి )

షాబాద్ మండలం అస్పల్లి గూడ గ్రామంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం శ్రీరామ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పెద్ద ఎత్తున మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా కలెక్టర్ .నారాయణ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా లోని ఉద్యానవన శాఖ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మన్మర్రి పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.

షాబాద్ జనవరి 3(ప్రజా జ్యోతి)

ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఈరోజు షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల,మరియు ఉన్నత పాఠశాల మన్మర్రిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు, మరియు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలను శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చదువులో చురుకుగా గల విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారి నినదించిన మహిళ సావిత్రిబాయి పూలే అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ అభివృద్ధి సాధ్యమని నమ్మిన స్త్రీ విద్యా ప్రధాయిని,నాటి మణువాదాన్ని వ్యతిరేకించి స్త్రీలకు విద్యనందించిన తొలి విప్లవ కారినిఅని, ఆధునిక భారతదేశంలో మహిళ విద్యకు తొలి అడుగులు వేసిన ఆదర్శమూర్తి సావిత్ర బాయి పూలే అని, ఆకటితో ఆలమట్టించే పేదవారిని హక్కున చేర్చుకొని అన్నం పెట్టిన ఆదర్శ దంపతులు సావిత్రిబాయి పూలే మరియు జ్యోతిరావు



పూలే అని,ఆనాడు ప్లేగు వ్యాధి సోకిన ఎంతోమంది రోగగ్రస్తులను చేరదీసి వారికి పరి చర్యలు చేసి చివరికి ప్లేగు వ్యాధితో మరణించిన చిరస్మరణీయురాలు జ్యోతి క్రాంతి సావిత్రిబాయి పూలే అని వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు చంద్రయ్య,దశరథ్ రెడ్డి, అంబర్సింగ్, సుదర్శన్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు...

# కొత్త సహకార సంఘాల ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ

- నాంపల్లి డిసిసిబిలో అభిప్రాయ సేకరణ సమావేశం
- చైర్మన్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొన్న పాలకవర్గం
- మాల్, మేడిపల్లిలో సంఘాల ఏర్పాటును కోరిన పాలకవర్గం
- నూతన సంఘాల ఏర్పాటుతో రైతులకు మరిన్ని సేవలు

యాచారం, జనవరి 3 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలో మరో రెండు నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సొసైటీలను ఏర్పాటు చేయాలన్నా యోచనలో అభిప్రాయ సేకరణను నిర్వహించారు. శుక్రవారం నాంపల్లిలో డిసిసిబి చైర్మన్ టీఈఎస్ సిఏబి వైస్ చైర్మెన్ కొత్త కురుమ సత్తయ్య ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి పాలకవర్గం పాల్గొన్నారు. సమావేశంలో పాలకవర్గం మరో మరో రెండు చోట్ల మాల్, మేడిపల్లిలో వ్యవసాయ సహకార సంఘాల సొసైటీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సహకార సంఘాల ఏర్పాటుతో రైతులకు సులభమైన మరిన్ని



సేవలందించే అవకాశం ఉండనున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు. ఈ మేరకు పాలకవర్గ ఆమోదయోగ్యంతో కూడిన ప్రాథమిక తీర్మానాన్ని సమావేశంలో అందజేసినట్లు పేర్కొన్నారు. తీర్మాన నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి నివేదించనున్నట్లు చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిసిఓ సుధాకర్, డిసిసిబీ సీఈఓ భాస్కర సుబ్రహ్మణ్యం వైస్ చైర్మన్ కే యాదయ్య, సీఈఓ నాగరాజు, డైరెక్టర్లు పాశ్చ భాష, కొండా మధుకర్ రెడ్డి, .కరంటోత్ నరేందర్. గౌరిగె ఐలయ్య. మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, మద్దెల శశికళ సత్యనారాయణ, కొండాపురం కళమ్మ, అంభోజు లక్ష్మయ్య, . సీఈవో నాగరాజు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి,జనవరి 03 (ప్రజాజ్యోతి):

మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల హుడా కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ.. పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి ,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో శ్రీమతి తాటిచర్ల వరలక్ష్మి,అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు దేవి,కృష్ణవేణి, హేమలత,సుమ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు, వి.మల్లష్, మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి..

**– అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే...**

**శామీర్ పేట్,జనవరి 03 (ప్రజా జ్యోతి)**

సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని శామీర్ పేట్ మండలం విద్యాధికారి జె. వసంత కుమారి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం సావిత్రిబాయి పూలె జయంతి సందర్భంగా మూడుచింతలపల్లి మండలం విద్యాధికారి ఏ. భాగ్యమణి తో కలిసి ఉమ్మడి శామీర్ పేట్ మండలంలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త కవి అని అన్నారు. భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు.



అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమతాబేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్ పేట్ మండలం మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకై మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

**– మండల కార్యాలయావరణలో నిత్యం ప్రజల ఇబ్బందులు**
**– గత్యంతరం లేక ముళ్ళ చెట్ల పొదలను ఆశ్రయించే పరిస్థితి**

**యాచారం, జనవరి 03 (ప్రజాజ్యోతి):**

మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయానికి గ్రామాల నుంచి తమ పనుల నిమిత్తం అనునిత్యం వచ్చే వారికి మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయాల భవనాల వద్ద అన్ని వసతులు ఉన్నప్పటికీ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో అనేక మంది ప్రాముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఐకెపి భవనం, వ్యవసాయ కార్యాలయం, కార్యాలయాల వద్దకు వివిధ పనుల నిమిత్తం వచ్చిపోయే అనేకులకు మూత్రశాలలు, మరుగుదొల్లు లేక అవస్థలు పడుతున్నారు. కార్యాలయాలకు తమ పనులపై వచ్చి వెళ్లేవారు గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో మూత్రశాలలకు, మరుగుదొడ్లకు ముళ్ళ పొదలను, చెట్ల పొదలను ఆశ్రయించే పరిస్థితి నెలకొంది. కొందరు కార్యాలయాల ఆవరణ వెనుక




భాగంలో మూత్రశాలలకు మరుగుదొడ్లకు ఆశ్రయించడంతో కార్యాలయాల ఆవరణ చుట్టు దుర్వాసన వెదజల్లుతుంది. తమ పనుల నిమిత్తం వచ్చి వెళ్లేవారు ఈ రకంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేవారు కరువయ్యారు. ప్రజా శ్రేయస్సు కోరి ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యాలయాల ఆవరణలో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ సూర్య డెవలపర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**– టోర్నమెంట్ విజేతగా ఊరెళ్ళ టీం రన్నర్ గా దేవుని ఎర్రవల్లి టీం**
**– దేవుని ఎర్రవల్లి జట్టుకు ప్రోత్సాహం అందించిన కరికే సత్యనారాయణ,సామ విట్టల్ రెడ్డి**

**చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):**




శ్రీ సూర్య డెవలపర్స్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం బాకారం గ్రామంలోని న్యూ మ్యాడీస్ గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ ను నవంబర్ 28న ప్రారంభమై శుక్రవారం ఫైనల్ మ్యాచ్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో మొత్తం 24 జట్లు పాల్గొన్నాయి. శ్రీ సూర్య డెవలపర్స్ విపిఎల్ సీజనల్ 10 టోర్నమెంట్ ను శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యంగా దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన కరికే సత్యనారాయణ, సామా విట్టల్ రెడ్డి, వారి గ్రామ జట్టును ప్రోత్సహించి వారికి ఆర్థిక సహకారాలు అందజేశారు. టోర్నమెంట్ విజేతలు ప్లాటినం కప్ ఊరెళ్ల టీం50 వేలు, రనరఫ్ గా దేవుని ఎర్రవల్లి టీమ్30 వేలు, గోల్డ్ విన్నర్స్ కు 20,000 రన్నర్ కు 15000 సిల్వర్ కప్పు విన్నర్స్ కు 10000 రన్నర్ కు 5000 ప్రైజ్ మనీ అందజేశారు. ప్లాటినం కప్పు విన్నర్ గా ఊరెళ రన్నర్ గా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి, గోల్డ్ కప్పు విన్నర్ గా షాబాద్ మండలం తాళ్లపల్లి టీం రన్నర్ గా షాబాద్ మండలం లక్ష్మీగూడా నిలిచింది, సిల్వర్ కపు విన్నర్ గా ఏరోని గూడ టీం నిలిచింది. విజేతలకు ప్రైజ్ మనీతోపాటు మేమెంటో లు అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి శ్రీ సూర్య డెవలపర్స్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ను నిర్వహించామని నిర్వాహకులు నందు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల క్రికెట్ టీం లో పాల్గొన్నాయి.

## మార్కెట్ కమిటీ అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ కి శుభాకాంక్షలు

**తెలిపిన యెన్కెపల్లి ముదిరాజ్ సంగం నాయకులు**



**మొయినాబాద్ జనవరి 03 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి నాయకులు తలారి మల్లేష్ ముదిరాజ్ ఇటీవల గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా యెన్కెపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు కలిసి తలారి మల్లేష్ ముదిరాజ్ నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారు యెన్కెపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈదులకంటి కుమార్ ముదిరాజ్. మాజీ ఉప సర్పంచ్ కావలి రమేష్ ముదిరాజ్. మత్స్యకార సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ముదిరాజ్. ఈదులకంటి శ్రీశైలం ముదిరాజ్. కావలి నవీన్ ముదిరాజ్. కావలి గణేష్ ముదిరాజ్.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

**–మాజీ ఐపీఎస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ**



**శామీర్ పేట్, జనవరి 03,(ప్రజాజ్యోతి)**

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని ఐపిఎస్ మాజీ జేడి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం కేశవరం, మూడుచింతలపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.బి.ఎల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయాలు ఆలోచనా విధానం, జ్ఞానం పెంపొందించుకునేందుకు దోహదపడుతుందన్నారు. నేటి తరం విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తలిదండ్రుల ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. క్రమ శిక్షణతో చదివి తల్లిదండ్రులు గర్వపడేలా జీవించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాం రవి,కేశవరం ఎంపీటీసీ గోనె హన్మంత రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యా రెడ్డి, హెచ్.బి.ఎల్ ఎండి శ్రీమతి ఉమా జగదీష్ ప్రసాద్, జనరల్ మేనేజర్ హనుష్ సూరపనేనీ,సీ. ఎస్. ఆర్ అసోసియేటర్ విజయలక్ష్మి, హెచ్.బి.ఎల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

**– కౌలే జగన్నాథం అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె.జగన్నాథం మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరు ఆమె గొప్ప సంఘసంస్కర్త భారతదేశ స్త్రీ వాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుంది అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమత బేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే అనునిత్యం జీవించాలని కొనియాడారు మహిళా గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస చారి సలహాదారు బొడ్డుపల్లి మాధవరావు సావిత్రిబాయి పూలే గారికి ఘన నివాళులు అర్పించారు

## పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

చేవెళ్ల ప్రజా జ్యోతి



చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించిన బిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ ఆసిఫ్. మహిళ విద్యాభివృద్ధికి సాధ్యవైపులు ఎన్నెలేని కృషి చేసింది అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**– మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

చేవెళ్ల జనవరి 03(ప్రజా జ్యోతి):



బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని సమస్యలు గురించి సబిత ఇంద్రారెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి పార్టీష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన పోరాడాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, దేశమోల్ల ఆంజనేయులు, మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, బ్యాగారి నర్సింలు, అంజన్ గౌడ్, మాణిక్య రెడ్డి, రామ్ రెడ్డి, శేరీ శివారెడ్డి, రాం ప్రసాద్, వీరా శంకర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శం

**– టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అంజయ్య**
**– మాల్ జడ్పీ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి**
**– మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

యాచారం, జనవరి 03 (ప్రజాజ్యోతి):



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మాల్ జడ్పీ హైస్కూల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం మండల అధ్యక్షులు అంజయ్య మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పులే అన్నారు. సావిత్రి బాయి పులే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించడం మహిళా ఉపాధ్యాయులు గర్వంగా భావిస్తున్నారని అన్నారు. విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని సావిత్రిబాయి దృఢంగా నమ్మారని ఈ క్రమంలో స్త్రీ విద్యకు ప్రాధాన్యతనిచ్చి ఇందుకు అనుగుణంగా మొట్ట మొదటిసారిగా స్త్రీ విద్యపై గళమెత్తిన ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజ నిర్మాణంలో సావిత్రిబాయి సేవలు ఎప్పటికీ ఆదర్శమే అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు విమల, కే రమేష్, శ్రీధర్, టీఎస్ యుటిఎఫ్ కార్యదర్శి ధనరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ రాకతో హయత్ నగర్ మన్సూరాబాద్ లలో ఉన్న సమస్యకు పరిష్కారం

**– అభివృద్ధి మాధ్యేయం ఈటెల రాజేందర్**
**– సమస్యల పరిష్కారమే ముఖ్య ధ్యేయం**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



హయత్ నగర్ డివిజన్ లోని సిద్ది వినాయక నగర్, దత్తాత్రేయ కాలనీ, వసంత్ నగర్ మరియు పరిసరాల దాదాపు 10 కాలనీల భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ ఔట్లెట్ మరియు మన్సూరాబాద్ డివిజన్ లోని కోలన్ శివ రెడ్డి నగర్ లో ఉన్నటువంటి భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ కు ఔట్లెట్ కేవలం హయత్ నగర్ మదర్ డైరీ లో ఉన్నటువంటి భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ కు కలపాల్సి ఉండగా, స్థానిక ప్రజాప్రతినిధులు ఏనో సార్లు సంబంధిత మదర్ డైరీ అధికారులతో మాట్లాడినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నేడు మల్కాజిగిరి పార్లిమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ స్థానిక హయత్ నగర్ మరియు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి కొప్పుల నర్సింహా రెడ్డి ,రంగా రెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగా రెడ్డి తో కలసి స్వయంగా వారే భూగర్భ డ్రైనేజ్ సమస్యను పరిశీలించి వెంటనే మదర్ డైరీ చైర్మన్ మహేందర్ రెడ్డి తో ఎండీ క్రిష్ణ గారితో ఫోన్ లో మాట్లాడి భూగర్భ డ్రైనేజ్ సమస్యను పరిశీలించడం జరిగింది.అదేవిధంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నివాసం లో ఏర్పాటు చేసినా మీడియా సమావేశం లో ఈటల రాజేందర్ మాట్లాడుతూవిశ్వ నగరం జిహెచ్ఎంసి పరిధిలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని,విధి దీపాలు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ,సీసీ రోడ్ల నిర్మాణం,వరద నిట్టి కాలువల నిర్మాణం మరియు వివిధ అభివృద్ధి పనులు జిహెచ్ఎంసి పరిధిలో పూర్తిగా నిలిచి పోవడం జరిగిందని, సకాలం లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చైయడానికి ఎవరు ముందుకు రావడంలేదని, ఓ వైపు ప్రజలు అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాంట్రాక్టర్లకు సరైన సమయంలో బిల్లులు చెల్లించి నగరంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునఃప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలపడం జరిగింది.అదేవిధంగా సమయానుసారంగా జరగవలసిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశాలు మేయర్, డిప్యూటీ మేయర్ పార్టీలు మారడం తో కౌన్సిల్ సమావేశంలు నిర్వహించంలేదని, జిహెచ్ఎంసి పరిధిలో వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్ ఉన్నప్పటికీ వారికి సరైన సమయంలో నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులు జరగాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున సమాయనుసారంగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అభివృద్ధి పనుల కొరకు కార్పొరేటర్లకు సరిపడా నిధులు మంజూరు చైయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు.ఎల్. బి. నగర్ నుండి మల్కాపూర్ వరకు జరుగుతున్న రోడ్ విస్తరణ పనులో భాగంగా హయత్ నగర్ మరియు పనామా వద్ద ప్లాన్ ప్రకారం ఉంటువంటి అండర్ పాస్ లకు బదులుగా స్థానిక కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు కొప్పుల నరసింహారెడ్డి విజ్ఞప్తి మేరకు పిల్లర్ల తో కూడిన ఫ్లైఓవర్ నిర్మాణానికి కూడా పార్లమెంట్ లో ప్రతిపాదించడం జరిగిందని, ఆ పనులు కూడా మరి కొద్ది రోజుల్లోనే ప్రారంభమవుతాయని మరియు కేంద్ర,రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి దీర్ఘకాలిక సమస్యగా ఉన్న పాత పోచంపల్లి రోడ్డును కూడా పునః ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమం లో జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ఎల్. బి. నగర్ కన్వీనర్ రవీందర్ గౌడ్ ఇతర బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే చేసినవి సేవలు మరువలేనివి ఘనంగా194 సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మొయినాబాద్ జనవరి 03 ( ప్రజా జ్యోతి )



తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు మత సావిత్రిబాయి పూలే... నేడు మొయినాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం నాడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా194 సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవలసి నివాళులర్పించారు అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు వారు మాట్లాడుతూ భారతదేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాతా పూలే అని వారు అన్నారు ఆనాడు భారత దేశంలో స్త్రీలకు చదువు నిరాకరించబడినప్పుడు మహనీయులు జ్యోతిరావు పూలే మొట్టమొదట తన చదువు నేర్చుకుని తన భార్యకు చదువు నేర్పి సమాజంలో ఉన్న స్త్రీలందరికీ చదువు నేర్పడానికి ఆదర్శం అయ్యారు అలాంటి వారి జయంతిలో జరుపుకోవడం అంటే అదృష్టంగా భావించాలని అన్నారు నేటి నేడు సమ సమాజ స్థాపన కోసం నడుము బిగించి మహిళాలకు తెల్ల కోట్,నల్లకోట్, కాకి కోట్,మహిళలకు ఇచ్చినటువంటి ఉపాధ్యాయురాలు ఆర్టిస్టుగా తయారయ్యారు నేటి సమాజాన్ని యువతరానికి వాళ్ళని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని కార్యక్రమంలో యాదగిరి, మాల రాజు, రామగాళ్ల గిరి బాబు, శ్రీనివాస్, దయాకర్, కృష్ణా రావు,

# 44 కోట్ల రూపాయలతో అమృత్ జలపథకం



లిమహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే మహిళా శక్తి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ

లిసంగారెడ్డిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో దుకాణ సముదాయం ప్రారంభం

లిరాష్ట్రంలోని మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు ప్రారంభించిన మంత్రి

లిప్రతి అమ్మాయి చదువుకోవాలి

లిఅమ్మాయిల చదువుతో కుటుంబంలో అనేక మార్పులు వస్తాయి

లిమహిళలు వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే స్థాయికి ఎదగాలి అనేది ప్రభుత్వ సంకల్ప

**సంగారెడ్డి , జనవరి 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి పట్టణం లో పురపాలక శాఖ ఆద్వర్యం లో పట్టణం లో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంకల్పం తో 44 కోట్ల రూపాయలతో అమృత్ జల పథకాన్ని, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని రాష్ట్రంలో చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా షాపింగ్ కాంప్లెక్స్ ను, స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన కార్యక్రమము , మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలోని మొట్టమొదటి మహిళా పెట్రోల్ పంపును మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సమాఖ్య సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో పథకాలు చేపట్టినప్పటికీ మహిళల్లో అనుకున్న స్థాయిలో ఆర్థికంగా ఎదగలేకపోతున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు .అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళ క్యాంటీన్ల ఏర్పాటు ,పెట్రోల్ పంపు ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు లాంటి పథకాలను చేపట్టిందన్నారు. మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి అమ్మాయి ఉన్నత చదువులు చదవాలన్నారు మహిళలు చదువుకుంటే కుటుంబాల్లో పెను మార్పులు సంభవిస్తాయన్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కుటుంబంలో మహిళలు చదువుకుంటే ఆర్థిక స్థిరత్వం కలుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు ప్రభుత్వ కాంట్రాక్టులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తాం అని మహిళలు ముందుకు వచ్చే విధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

అనంతరం కలెక్టరేట్ కార్యాలయాల లో 11 అంబులెన్సు వాహనాలకు మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపు, మహిళ షాపింగ్ కాంప్లెక్స్ మంజూరు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల్లో ఇప్పటికే మహిళలకు ప్రభుత్వం 50% రిజర్వేషన్ కల్పించిందని రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రానున్నట్లు ఎంపీ తెలిపారు దీంతో మహిళలు రాజకీయంగా కూడా రాణించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలుగా పోటీ చేయడానికి మహిళలు ఇప్పటి నుండే ముందుకు రావాలన్నారు. మహిళలు ఆత్మనూన్యతా భావం నుండి బయటపడాలన్నారు .

టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం మహిళా శక్తి పథకంలో పెట్రోల్ పంపు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం మహిళలకు ఆర్థిక అభివృద్ధికి వాదం చేస్తుందన్నారు షాపింగ్ కాంప్లెక్స్ ను పెట్రోల్ పంపులు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు మహిళ సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు అందుబాటులో ఉండన్నట్లు తెలిపారు వారి సమస్యలతో దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కోసం చేపట్టిన మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

జిల్లా కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ రాష్ట్రంలోనే మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళలకు మొట్టమొదటి పెట్రోల్ పంపు జిల్లాలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో ఎన్నో మంచి పథకాలు ఉన్నాయన్నారు. వాటిని జిల్లాలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు ఈవెంట్ ప్రోగ్రాం నిర్వహణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు . మహిళలకు శిక్షణ ఇచ్చి బ్యాంకు లింకేజీల ద్వారా లోన్ ఇవ్వడం మహిళలు ఎదగడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో డిమాండ్ ఉన్న యూనిట్స్ నెలకొల్పి మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు పిల్లలు పెద్ద పెద్ద యూనిట్లు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు ఆర్థికంగా ఎదగడానికి ఆదాయం పెంపొందించుకునే మార్గాలు సూచించుకోవాలని ఇతరులకు ఆదర్శంగా నిలబడాలని పేర్కొన్నారు.

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్, పెట్రోల్ బంక్ ఏర్పాటు ద్వారా మహిళల కలలు సహకారం అయిందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి హరీష్ రావు మహిళా సమాఖ్య షాపింగ్ కాంప్లెక్స్ కోసం రూ.75 లక్షలు మంజూరు చేసినట్లు, అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన 75 లక్షలకు అదనంగా 29 లక్షలు మహిళా సమాఖ్య ద్వారా ఖర్చుచేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం గర్వించదగ్గ రాష్ట్రంలోనే మొదటి పెట్రోల్ పంపు తన సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళ శక్తి పథకంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి ,కార్పోరేషన్ చైర్మన్లు , అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి రామ్ ఇప్పిలి , కార్పోరేషన్ చైర్మన్లు , సి డి సి చైర్మన్లు సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు



# మన వల్ల పదవులకు వన్నె రావాలి

-మొదటిపేజీ తరువాయి




చెప్పారు. ముల్కనూర్ మార్కెట్ కమిటీ లో రైతులకు ఇలాంటి ఇబ్బందులు ఉన్నా ఆర్థిక సహాయం చేస్తారని, రైతు ఇంట్లో ఏదైనా శుభకార్యానికి ఆర్థిక ఇబ్బంది వస్తే సాయం చేస్తారన్నారు. అలాంటి ఆదర్శవంతమైన,దేశంలోనే గొప్ప మార్కెట్ కమిటీ అయిన ముల్కనూర్ మార్కెట్ కమిటీని ఒకసారి చూసి రావాలని నూతన పాలకవర్గానికి మంత్రి సూచించారు. మక్తల్ నియోజకవర్గంలో డబ్బులు పెట్టి పదవులు కొనే పరిస్థితి గతంలో ఉండేదని కానీ సమర్థుడైన స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పారదర్శకంగా పరిపాలన చేసే నాయకుడు అని కితాబునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై విపక్షాలు ఇష్టానుసారంగా నిందారోపణలు చేస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. నిజాలు మాట్లాడేందుకు కూడా ఎంతో ధైర్యం కావాలన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు పాసై యావత్ తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు నివాళులర్పించలేదని ప్రశ్నించారు.

రాష్ట్ర అప్పులపై అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ నాయకులు అబద్దాలు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే%ౌ% ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలను నెరవేరుస్తుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే తమ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ఎన్నికల హామిలైన 6 గ్యారంటీలను అమలు చేస్తోందని చెప్పారు. మక్తల్ నియోజకవర్గానికి రూ.175 కోట్లతో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వంద శాతం రైతు భరోసా అందరికీ వస్తుందని, శనివారం జరిగే క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. మన జీవనం విధానం, సంస్కృతి ద్వంసమైందని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో, కొత్త ఒరవడితో ముందుకు సాగాలన్నారు.

ప్రస్తుత సమాజంలో మానసిక, ఆరోగ్యపరమైన రుగ్మతలు ఉన్నాయని, మన ఆలోచన ధోరణిని మార్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడటం, ఆడంబరాలకు పోయి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జీవన విధానంలో మార్పు రావాలని చెప్పారు. స్వధర్మం ఆచరణ సాధ్యం.. పరధర్మం అతి భయంకరమైందని వ్యాఖ్యానించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ హయాంలో మార్కెట్ కమిటీలే కాకుండా వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయని విమర్శించారు. వాటినన్నింటిని బలోపేతం చేసే విధంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. రైతు భరోసా పై విపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దని రైతులకు సూచించారు. కొండలు, గుట్టలు ,రాళ్లురప్పలకు గత ప్రభుత్వం అప్పనంగా 20 వేల కోట్ల రూపాయలను రైతుబంధు పేరిట ఇచ్చారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అర్హులైన వ్యవసాయదారులకే రైతు భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు. సభకు అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. నేను మక్తల్ నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధిని, తమ ప్రభుత్వ హయంలో నియోజకవర్గానికి మంజూరైన నిధులను, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల వివరాలను, నిధులను గణాంకాలలో వివరించారు. తనపై కావాలని ఆరోపణలు చేసే నాయకుల కుట్రలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మక్తల్ లో ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు గౌరవం పోయినా... తన గౌరవం పోయినట్లేనని చెప్పారు. గేట్ల వద్ద కాపలా కాసే రోజు నుంచి నేరుగా తన బెడ్ రూమ్ వరకు కార్యకర్తలు ధైర్యంగా వచ్చే స్థాయి వరకు తీసుకువచ్చానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గానికి 300 కోట్ల బడ్జెట్ తీసుకువచ్చానని, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును కోర్టుకు ఇచ్చానని, రూ.15 కోట్లతో సి.ఆర్ అర్ కింద రోడ్డు తీసుకువచ్చానని, 86 కోట్లతో మక్తల్ నారాయణపేట్ కు తారు రోడ్డు మంజూరు అయిందని, మరో 13 కోట్లతో సంగం బండ బండ పగలగొట్టి 25 వేల ఎకరాలకు నీరు అందించేందుకు కృషి చేశానని, ఐదున్నర కోట్ల కలెక్టర్ నిధులను తెచ్చి అభివృద్ధి పనులకు వినియోగించానని, అన్ని గ్రామాలకు డీలర్ షిప్లు ఇప్పించానని, డయాలసిస్ సెంటర్ కోసం ప్రతిపాదనలు పంపించానని, మక్తల్ రెవిన్యూ డివిజన్ కోసం ప్రయత్నం చేస్తున్నానని, కొన్ని కోట్ల నిధులతో మక్తల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలో నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. జీవో 69 ద్వారా ఊట్కూరు మండలం కూడా శశ్యామలం కానుందని తెలిపారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గంలో తారు రోడ్డు లేని గ్రామమంటూ ఉంటే వచ్చే ఎన్నికల్లో తాను ఓట్లు అడగబోనని స్పష్టం చేశారు. తన ఇంటి దేవుడు పడమటి ఆంజనేయుడి సాక్షిగా ఎవ్వరి వద్ద నయాపైసా కోసం చేయి చాచలేదని ఖరా ఖండిగా తేల్చి చెప్పారు. కాగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి ,వైస్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులకు మంత్రి, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ వనజ, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, డీసిసి ప్రశాంత్ కుమార్ రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు, పేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు బాల కిష్టారెడ్డి, దేవర మల్లప్ప ఇతర నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి జూపల్లి కృష్ణారావు, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



## ఇంటర్ స్కూల్ బాలికల కబడ్డీ టోర్నమెంట్ విజేత శ్లోక స్కూల్ విద్యార్థినుల బృందం

**- విద్యార్థినులకు మొమెంటో ట్రోఫీ బహూకరించిన కార్పొరేటర్ బోహిని దర్శన్, ఖుష్బూ, గురుచరణ్, నాగేశ్వర్**

ముషీరాబాద్, జనవరి 03 (ప్రజా జ్యోతి) :




మహాత్మా జ్యోతిరావుపులే యువమంచ్, నెహ్రూ యువకేంద్ర సంయుక్తాధ్వర్యంలో దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయిపులే 194వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఇంటర్ స్కూల్ బాలికల కబడ్డీ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. జియాగూడలోని శ్లోక స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీలలో హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 13 బాలికల కబడ్డీ క్రీడాకారుల జట్లు తరలివచ్చి కబడ్డీ పోటీల్లో నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. ఈ పోటీలలో జియాగూడ శ్లోక స్కూల్ విద్యార్థినుల జట్టు ప్రథమ స్థానంలో విజేతగా నిలువగా క్రిష్ణవేణి ట్యాలెంట్ స్కూల్ విద్యార్థినుల బృందం రన్నరప్ గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్, నెహ్రూ యువకేంద్ర జిల్లా అదికారి ఖుష్బూ గుప్తా మహాత్మా జ్యోతిరావు పులే యువమంచ్ అధ్యక్షుడు కె.ఎమ్.గురుచరణ్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కబడ్డీ టోర్నమెంట్ విజేత శ్లోక స్కూల్ విద్యార్థినుల బృందానికి ట్రోఫీ మొమెంటోలు, ప్రశంసా పత్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో శ్లోక స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్ నాగేశ్వర్, దళిత సేన రాష్ట్ర అధ్యక్షురాలు రెడ్డిమల్ల పార్వతి, రాష్ట్ర యువజన అధ్యక్షులు పి.మహేందర్, మహాత్మా జ్యోతిరావు పులే యువమంచ్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎమ్.గురుచరణ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రేమ్ రాజ్ పాటూన్, ఉపాధ్యక్షులు వి.శివ్ చరణ్ అదికార ప్రతినిది ఎమ్.ప్రభాకర్, శ్లోక స్కూల్ డైరెక్టర్లు రత్నేష్ జైస్వాల్, తిరుమలరావు, అన్వేష్ వైస్ ప్రిన్సిపల్ అమితాచరణ్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా

గద్వాల,(ప్రజా జ్యోతి) జనవరి 03:




గద్వాల జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆఫీసులో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి బహుజనసేన జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సామాజిక విప్లవకారిణి మనదేశపు తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహెూన్నత మహిళ రచయిత సావిత్రిబాయిపూలే, మహాత్మజ్యోతిరావు పూలే భార్యగానే అందరికీ తెలుసు.కాని ఆమె మహిళా ఉద్యమ గొంతుక చైతన్య పతాక అన్న సంగతి కొందరికే తెలుసు.మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న రైతుదంపతులైన ఖండోజి నవ్సే పాటిల్, లక్ష్మీబాయి దంపతులకు సావిత్రిబాయి పూలే జన్మించారు. ఈ మహిళ గురజాడ చెప్పినట్లు చరిత్రనే తిరగరాసింది. బ్రాహ్మణ ఆధిపత్యంకొనసాగుతున్న ఆ కాలంలో సంఘసంస్కరణకు బాటలు వేసింది. తొమ్మిదేళ్ల వయస్సులోనే పన్నెండేళ్ల మహాత్మ జ్యోతిరావును వివాహమాడారు భర్త సహకారంతో చదువుకుని 1848 మే 12న బహుజనుల కోసం పూనేలోని బుధవార్పేట్ లో మొదట పాఠశాలను ప్రారంభించారు. దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు అయ్యారు. ఛాందసవాదులు ఆమెపై దాడులు చేసినా భయపడలేదు. నాలుగేళ్లలో 20 పాఠశాలలు ప్రారంభించి ఉచితవిద్యను అందించింది. అస్పృశ్యుల కోసం మంచినీళ్ల బావిని తవ్వించారు.వారి కోసం అహిల్యాశ్రమ్ అనే పాఠశాలను ప్రారంభించారు.1849లో పూలే దంపతులు సంఘ బహిష్కరణకు గురయిన సామాజిక కార్యక్రమాలు ఆపలేదు. సమాజ సేవ ఒక పక్క ఉపాధ్యాయినిగా మరో పక్క కొనసాగుతూనే తనకలానికి పదను పెట్టి కవిత్వాన్ని రాశారు 1854లో కావ్యపూలే కవితా సంపుటిని తీసుకొచ్చారు.1860లో వితతంతువులకు శిరోముండనం చేయవద్దని క్షురకులను చైతన్య పరిచి వారితో ఉద్యమం చేయించి విజయం సాధించారు. 1868లో అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలన సతీసహగమనం రూపుమాపడం, వితతంతు పునర్వివాహం కోసం శ్రమించారు.1873 డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో వివాహం జరిపించారు. బ్రాహ్మణ విధవరాలి కుమారుడిని దత్తతకు తీసుకొని యశ్వంత్గా నామకరణం చేసి వారి ఆశలకు ఆశయాలకు అనుగుణంగా పెంచారు. 1870,1896 సంవత్సరాలలో కరువు కబళిస్తే సుమారు 2 వేల మందికి అన్నదానం చేశారు.వారు నిర్వహించే పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టారు.1890 నవంబర్ 28న భర్త మరణించడంతో తన భర్త చితికి తానే నిప్పంటించి సంప్రదాయాలకు చెల్లుచీటి వేశారు. 1891లో పావన కాశీసుబోధ్ రత్నాకర్ అనే మరో కావ్యాన్ని రాశారు. జ్యోతిబా భాషణే అనే నాల్గుసంపుటాలకు సంపాదకత్వం వ్యవహరించారు. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి రావడంతో తన కుమారుడితో కలసి చికిత్సకు నడుంబిగించారు.ఈ క్రమంలోనే 1897 మార్చి 10న ప్లేగు వ్యాధితో మరణించారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదల చేసింది.ఇటీవల పూనే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారు. చైతన్య పతాక సావిత్రిబాయి కళ్యాణదుర్గం స్వర్ణలత ప్రముఖ రచయిత్రి మన దేశంలో మహిళలు చదువుకుని అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే దానికి కారణం సావిత్రిబాయి పూలేనే 1852లో మహిళా సేవా మండల్ను స్థాపించి మానవ హక్కులు సామాజిక సమస్యల గూర్చి చర్చించి,జెండర్ అసమానతలపై మహిళలలను చైతన్య పరిచారు అంతటి మహెూన్నతురాలిని స్త్రీజాతి చైతన్య పతాక అనడంసముచితమనిపిస్తుంది.ఈతరానికి సావిత్రిబాయి పూలేను పరిచయం చేయాలి డా.దండెబోయిన పార్వతి తెలుగుశాఖాధ్యక్షులు సిల్వర్జూబ్లీ కళాశాల శ్రమించి పని చెయ్యండి శ్రద్ధగా అధ్యయనం చేయండి, మంచి మార్గంలో నడవండి అన్నది సావిత్రీబాయి పూలే నినాదం.అంతటి గొప్ప నినాదాన్ని జాతికిచ్చిన సావిత్రిబాయి జీవితాన్ని ఈ తరానికి పరిచయం చేయాలి.సమాజాన్నే మార్చిన ధీరవనిత మహిళా మార్గదర్శి,జాతి స్థితిగతుల్నే మార్చిన మహెూన్నత రచయిత్రి సావిత్రిబాయి కలలు కన్న సమాజంఆదర్శవంతమైన సమాజం.ఏమహిళా సమస్యలుఎదుర్కొనకూడదని సంఘంలో గౌరవం కోల్పోకూడదని నిరంతరం తపించారు.ఆమె ఆశయాలు ఇంకా మిగిలిపోయాయి అవి నెరవేర్చేందుకు ప్రతి మహిళా కృషి చేయాలి అన్నారు.ఈకార్యక్రమంలోగంజిపేట కోళ్ల అంజి,పౌల్ రాజ్,సుధాకర్, ములకలపల్లి రాజు, మర్లబీడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర హాస్పిటల్ యజమాన్యం. ఇంజనీర్ల నిర్లక్ష్యం నిండు పసికందు మృతి

**- మాకు మా పిల్లవాడు కావాలని తల్లి బాధతో కన్నీళ్లు పాలయ్యారు**

**- తల్లి మమత కొడుకు లేదు అన్న బాధతో కుమిలి పోయింది.**

మొయినబాద్ జనవరి 03 ( ప్రజా జ్యోతి)



మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామ రెవెన్యూలో గల భాస్కర్ హాస్పిటల్ జేబీఐటి ఇంజనీరింగ్ కళాశాల పని చేసుకోవడం కోసం బ్రతుకు తెరువు కోసం సంగారెడ్డి మమత వయస్సు 35 సంవత్సరాలు. తన బాలుడి వయస్సు 11 సంవత్సరాలు. పని చేసుకుని ఒక పూరి గుడిసెలో నివసించేవాళ్లు. గుడిసే పక్కన నీలకుంట ఉండడంతో కుంట చుట్టూ ఖాళీగా ఉండడంతో పిల్లలు అందులోకి వెళ్లి ఆడుకోవడంతో. మమత కుమారుడు అక్కడే కుంటలో మునిగిపోయి ఊపిరాడక చనిపోయాడు. కూలి నాలు చేసుకుందామని వచ్చిన కుటుంబంలో ఒక విషాదం జరిగింది. మామత కి కుటుంబానికి వాళ్ళ కొడుక్కి కి న్యాయం జరగాలని. తోటి కూలీలు బాధ వ్యక్తం చేశారు. మమత కుటుంబాన్ని ఏం చేశారు. వాళ్లకి ఇద్దరు పిల్లలు. ఒక పిల్లగాడు చనిపోయాడు. ఉన్న పిల్లవాడికైనా న్యాయం చేయాలి. వాళ్ళ కుటుంబానికి భాస్కర యజమాన్యం ఆదుకోవాలని చుట్టుపక్కల వారు బాధ వ్యక్తం చేశారు.

## నేడు సావిత్రిబాయి పూలే గారి జయంతి.



సంగారెడ్డి జిల్లా. ప్రజా జ్యోతి

ఈరోజు సంగారెడ్డి జిల్లా. ప్రజా జ్యోతి కంకోల్ గ్రామంలో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలె గారి జయంతి ఉత్సవాలను ఊరూరా , వాడవాడలా ఘనంగా జరుపు కుంటున్నాము. ఈ సందర్భంగా. తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఇదే తరుణంలో తెలంగాణ ప్రభుత్వం ఈ పర్వదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడం శుభసూచకం.. బీసీ మహిళా సాధికారతను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వానికి ఈ సందర్భంగా శుభాభివందనాలు ..!నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ప్రజలకు తెలియజేయాల్సిన నిమిత్తమై మీకు అందజేయడం జరుగుతుంది..భారతీయ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి మన సావిత్రిబాయి పూలెగారు .. సావిత్రిబాయి గారు ప్రముఖ సంఘసంస్కర్త అయిన ప్రముఖ జ్యోతిరావు పూలే భార్య. కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అమ్మ సావిత్రిబాయి పూలెగారు.. ఈవిడ భారతదేశ మొట్టమొదట మహిళా ఉపాధ్యాయురాలు. 1848 లోనే అస్పృశ్యత , అంటరాని తనాన్ని ఎదుర్కుంటున్న సమాజానికి బ.